కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ : గురువారం 8 ఆగస్టు 2024
సంపుటి: 14, సంచిక: 125, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## ప్రకాశం బ్యారేజీ వద్ద
# ప్రజలతో చంద్రబాబు సెల్ఫీలు

70 గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసిన అధికారులు
కృష్ణమ్మ పరవళ్లు చూసి ఉప్పొంగిపోయిన సిఎం



2

## ట్రంప్ హత్య కుట్రలో...
# పాక్ జాతీయుడి అరెస్ట్




2

# నీట మునిగిన రామాలయ ప్రాంతం

భద్రాచలంలో రెండ్రోజులుగా భారీ వర్షాలు
అధికారుల తీరుపై మండిపడ్డ మంత్రి తుమ్మల



2

## వైసీపీకి పిఠాపురం
# దొరబాబు రాజీనామా

**నియోజకవర్గ అభివృద్ధి కోసమేనని ప్రకటన**



కాకినాడ ఆగస్ట్ 7(నిఘా న్యూస్) పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు వైసీపీ పార్టీకి భారీ షాక్ ఇచ్చారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. వైసీపీలో తగిన ప్రాధాన్యత సరైన గుర్తింపు లేకపోవడం వల్లే పార్టీని వీడుతున్నట్లు దొరబాబు -వివరాలు2లో

# బీజేపీలో బీఆర్ఎస్ విలీనం!

ఇలాంటి వార్తలపై కెటిఆర్ ఆగ్రహం
న్యాయపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరిక



2

## 25 వేల ఎకరాల...
# అక్రమ రిజిస్ట్రేషన్లు

## ఏపీలో సంతానోత్పత్తి రేటు తగ్గుదలపై చర్చ

**అక్టోబర్ ఒకటి నుండి ఏపీలో కొత్త మద్యం బ్రాండ్ల లభింపు**

**మావోయిస్టులపై మరో ఏడాది నిషేధం విధింపు**



- మూడు నెలల పాటు అసైన్డ్, 22-ఏ రిజిస్ట్రేషన్ల నిలిపివేత
- మద్యం విధానాల వల్ల 18 వేల కోట్ల మేర దోపిడి
- భూముల రీ సర్వే ను పక్కన పెట్టాలని నిర్ణయం
- స్థానిక ఎన్నికల్లో ముగ్గురు పిల్లల నిబంధన తొలగింపు
- సున్నిపెంటలో 280 ఎకరాలు జలవనరుల శాఖకు బదలాయింపు
- మత్స్యకారులకు విఘాతం కలిగించే 217 జీవో రద్దు
- ఎపి కేబినేట్ సమావేశంలో కీలక నిర్ణయాలు

అమరావతి ఆగస్ట్ 7(నిఘా న్యూస్) రెవెన్యూశాఖలో మూడు నెలల పాటు రిజిస్ట్రేషన్లు నిలిపివేస్తామని, క్యూఆర్ కోడ్‌తో కూడిన పాస్‌పుస్తకాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు మంత్రి పార్థసారథి వెల్లడిరచారు. రాష్ట్రంలో అక్టోబర్ 1 నుంచి నూతన మద్యం విధానం అమలు చేస్తామన్నారు. తక్కువ ధరకే నాణ్యమైన మద్యాన్ని అందిస్తామని తెలిపారు. జగన్ బొమ్మ, పేరు ఉన్న సర్వేరాళ్లను ఏం చేయాలనే అంశంపై చర్చించినట్లు తెలిపారు. దేశంలో ఫెర్టిలిటీ రేటు తగ్గుతోందని, ఏపీలోనూ సంతానోత్పత్తి రేటు తగ్గుదల అంశంపై చర్చ జరిగిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశం ముగిసింది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. మంత్రివర్గం సమావేశం ముగిసిన అనంతరం మంత్రి పార్థసారథి విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాలను ఆయన వెల్లడించారు. స్థానిక ఎన్నికల్లో ఇద్దరు కంటే -వివరాలు2లో



## వంద గ్రాముల అదనపు బరువుతో...
# వినేశ్ ఫొగట్‌పై అనర్హత

**నువ్వెప్పుడూ ఛాంపియన్‌వే నని ప్రధాని ఓదార్పు**

న్యూఢిల్లీ ఆగస్ట్ 7(నిఘా న్యూస్) పారిస్ ఒలింపిక్స్ రెజ్లింగ్ ఫైనల్‌కు చేరిన వినేశ్ ఫొగాట్ పతకం సాధిస్తుందని ఆశతో ఎదురుచూస్తున్న భారత అభిమానులకు షాక్ తగిలింది. 50 కేజీల విభాగంలో ఇవాళ రాత్రి ఫైనల్‌లో వినేశ్ తలపడాల్సి ఉంది. ఈ క్రమంలో ఆమె బరువును చూసిన నిర్వాహకులు 100 గ్రాములు అదనంగా ఉన్నట్లు గుర్తించారు. దీంతో వినేశ్‌పై అనర్హత వేటు వేస్తూ ఒలింపిక్ కమిటీ, రెజ్లింగ్ కమిటీ నిర్ణయం తీసుకున్నాయి. ఫైనల్ పోరులో పసిడి పతకం సాధిస్తుందన్న ఆశల వేళ ఈ వార్త కోట్లాది మంది భారతీయుల హృదయాలను ముక్కలు చేసింది. ఈ క్రమంలోనే అనర్హతపై ప్రధాని మోదీ స్పందిస్తూ వినేశ్‌ను ఓదార్చారు. వినేశ్.. నువ్వు ఛాంపియన్లకే ఛాంపియన్, నీ ప్రతిభ దేశానికి గర్వకారణం. భారతీయులందరికీ నువ్వు స్ఫూర్తిదాయకం. ఈ రోజు నీకు తగిలిన ఎదురుదెబ్బ ఎంతో బాధించింది. దీన్ని వ్యక్తం చేయడానికి నా దగ్గర మాటల్లేవు. కానీ,ఈ బాధ నుంచి బయటపడి నువ్వు బలంగా తిరిగి రాగలవని నేను నమ్ముతున్నా. సవాళ్లను ఎదిరించడం నీ నైజం. నీకు మేమంతా అండగా ఉన్నాం అని మోదీ భరోసా నిచ్చారు. తాజా పరిణామాల వేళ భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు పీటీ ఉషతో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడినట్లు తెలుస్తోంది. వినేశ్‌పై అనర్హతకు దారితీసిన పరిస్థితులపై ఆరా తీసిన ప్రధాని. దీన్ని సవాల్ చేసేందుకు భారత్‌కు ఉన్న అవకాశాల గురించి అడిగి తెలుసుకున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడిరచాయి. వినేశ్‌కు ఉపయోగపడుతుందనుకుంటే అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ వద్ద భారత్ నిరసనను బలంగా వ్యక్తపర్చాలని పీటీ ఉషకు సూచించినట్లు సమాచారం.



## బంగ్లాదేశ్ కొత్త ప్రధానిగా
# మహ్మద్ యూనస్

**15 మంది మంత్రులు.. నేడే ప్రమాణస్వీకారం**

ఢాకా, ఆగస్ట్ 7(నిఘా న్యూస్) బంగ్లాదేశ్‌లో చోటు చేసుకుంటున్న హింసాత్మక సంఘటనల నేపథ్యంలో ప్రధానమంత్రి షేక్ హసీనా రాజీనామా, ఆ తర్వాత దేశం విడిచిపెట్టి పారిపోయారు. ఈ క్రమంలోనే బంగ్లాదేశ్‌ను మొత్తం సైన్యం తన కంట్రోల్‌లోకి తీసుకుంది. ఈ క్రమంలోనే తాజాగా అక్కడ కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది. నోబెల్ బహుమతి గ్రహీత మహ్మద్ యూనస్ అధ్యక్షతన.. రేపు బంగ్లాదేశ్‌లో తాత్కాలికంగా ప్రభుత్వం ఏర్పాటు కానుంది. ఈ విషయాన్ని బంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్ జనరల్ వాకర్ ఉజ్ జమాన్ వెల్లడించారు. మహ్మద్ యూనస్ మంత్రివర్గంలో 15 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. గురువారం రాత్రి 8 గంటలకు బంగ్లాదేశ్‌లో కొత్తగా తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు కానుందని ఆర్మీ చీఫ్ జనరల్ వాకర్ ఉజ్ జమాన్ మీడియాకు తెలిపారు. మహ్మద్ యూనస్ సలహా మండలిలో 15 మంది సభ్యులు ఉంటారని పేర్కొన్నారు. ఇక షేక్ హసీనా.. పదవి నుంచి తప్పుకున్న -వివరాలు2లో

## పెట్టుబడుల కోసం...
# రేవంత్ రౌండ్ టేబుల్ సమావేశం

**కొత్త సిటీ లక్ష్యంగా సిఎం ప్రచారం**
**స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేసిన ప్రాంతంలోనే నిర్మాణం**
**అమెరికా పర్యటనలో సిఎం ఫోకస్**



హైదరాబాద్ ఆగస్ట్ 7(నిఘా న్యూస్) తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో మరో కొత్త నగరాన్ని నిర్మిస్తానని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి దాన్నే చూపించి పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామిక వేత్తలను ఆహ్వాని స్తున్నారు. ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు, వివిధ పారిశ్రామికవేత్తల అవసరాలు, వారి సూచనలు, ప్రభుత్వ ఆలోచనలతో సరికొత్త పారిశ్రామిక విధానం తీసుకొస్తామని రేవంత్ రెడ్డి అంటున్నారు. ఫ్యూచర్ సిటీని హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌కు దీటుగా అభివృద్ధి చేస్తామని చెబుతున్నారు. అత్యాధునిక హంగులతో కాలుష్యానికి, ట్రాఫిక్ సమస్య ల్లేకుండా ఈ సిటీ నిర్మించ బోతున్నట్టు వారికి వివరిస్తున్నారు. అమెరికా పర్యటనలో ఉన్న -వివరాలు2లో



## జగన్‌కు బుల్లెట్ ప్రూఫ్...
## జామర్ వెహికల్
# పునరుద్ధరణ

**భద్రత కుదింపుపై హైకోర్టులో విచారణ**

అమరావతి ఆగస్ట్ 7(నిఘా న్యూస్) తనకు భద్రతను పునరుద్ధరించాలని కోరుతూ మాజీ సీఎం జగన్ వేసిన పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా జగన్‌కు ఉన్న బుల్లెట్ ప్రూఫ్ వాహనం రీప్లేస్ చేస్తామని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. ప్రస్తుతం కండిషన్‌లో ఉన్న బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని ఆయనకు ఇస్తామంది. జగన్ భద్రతా సిబ్బంది సమాచారం ఇస్తే జామర్ ఇస్తామని స్పష్టం -వివరాలు2లో



## జగన్ అక్రమాస్తుల కేసు
# విచారణ వాయిదా

న్యూఢిల్లీ ఆగస్ట్ 7(నిఘా న్యూస్) మాజీ సీఎం వైఎస్ జగన్ అక్రమాస్తుల కేసు విచారణ నవంబర్ 11కు వాయిదా పడిరది. జగన్ అక్రమాస్తుల కేసులపై గతంలో ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు వేసిన పిటిషన్‌పై బుధవారం సుప్రీం కోర్టులో జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలో విచారణ జరిగింది. ఈ విచారణకు ఏఎస్‌జీ హాజరు కాకపోవడంపై ధర్మాసనం అసహనం -వివరాలు2లో

# హంతకులకు అండగా నిలిచిన పోలీసులు

**వివేక హత్య కేసులో హోంమంత్రి అనితను కలిసి ఫిర్యాదు చేసిన వైఎస్ సునీత**



అమరావతి ఆగస్ట్ 7(నిఘా న్యూస్) మాజీ పార్లమెంట్ సభ్యుడు వైఎస్ వివేకానందా రెడ్డిని చంపిన హంతకులకు అండగా నిలిచిన వారిపై చర్యలు తీసుకోవాలని వివేకా తనయ వైఎస్ సునీత కోరారు. బుధవారం హోం మంత్రి అనితను ఆమె కలిసి వినతి పత్రం -వివరాలు2లో



## బంగ్లాదేశ్ కొత్త ప్రధానిగా మహ్మద్ యూనస్

మొదటి పేజీ తరువాయి

తర్వాత.. మహ్మద్ యూనస్‌ను మధ్యంతర ప్రభుత్వానికి సారథ్యం వహించాలని బంగ్లాదేశ్ అధ్యక్షుడు మహ్మద్ షహబుద్దీన్ మంగళవారం ఎంపిక చేశారు. ఇక బంగ్లాదేశ్‌లోని విద్యార్థి సంఘాలు కూడా మహ్మద్ యూనస్‌కే పగ్గాలు అందించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇక 84 ఏళ్ల మహ్మద్ యూనస్.. 2012 నుంచి 2018 వరకు స్కాట్లాండ్‌లోని గ్లాస్గో కాలెడోనియన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా పనిచేశారు. అంతేకాకుండా చిట్టగాంగ్ యూనివర్సిటీలో ఆర్థిక శాస్త్ర ప్రొఫెసర్‌గా కూడా సేవలు అందించారు. అంతేకాకుండా బంగ్లాదేశ్‌లోని పేదల అభ్యున్నతికి మహ్మద్ యూనస్ ఎనలేని కృషి చేశారు. 1940లో చిట్టగాంగ్‌లో పుట్టిన మహ్మద్ యూనస్.. ఒక సామాజిక కార్యకర్త, బ్యాంకర్, ఆర్థిక వేత్తగా ఉన్నారు. మైక్రోఫైనాన్స్ బ్యాంక్ ద్వారా బంగ్లాదేశ్‌లోని లక్షల మంది ప్రజలను పేదరికం నుంచి బయటపడేసిన ఘనత సాధించారు. ఈ నేపథ్యంలోనే ఆయన చేసిన సేవలకు గానూ 2006లో నోబెల్ బహుమతి వరించింది. అయితే బంగ్లాదేశ్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పాటైతే.. ప్రస్తుతం దేశంలో చోటు చేసుకుంటున్న ఘర్షణలు ఆగుతాయని సైన్యం భావిస్తోంది.

## బీజేపీలో బీఆర్ఎస్ విలీనం..!

హైదరాబాద్ ఆగస్ట్ 7(నిఘా న్యూస్) బీజేపీలో బీఆర్ఎస్ విలీనం లేదు. అలా తప్పుడు వార్తలు ప్రసారం చేసిన వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటాం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. ఈ మేరకు కేటీఆర్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ పైన, విలీనం లాంటి ఎజెండా పూరిత దుష్ప్రచారం చేస్తున్న విరీడియా సంస్థలు, వ్యక్తులు వెంటనే ప్రజలకి వివరణ ఇవ్వాలి. లేదంటే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని కేటీఆర్ హెచ్చరించారు. 24 సంవత్సరాలుగా ఇలాంటి అనేక కుట్రలు, కుతంత్రాలు, కుట్రదారులను ఎదుర్కొన్న పార్టీ మాది. ఇవన్నీ దాటుకొని 24 ఏండ్ల పాటు నిబద్ధతతో, పట్టుదలతో అవిశ్రాంతంగా పోరాడి తెలంగాణ సాధించిన పార్టీ బీఆర్ఎస్. సాధించుకున్న తెలంగాణ సగర్వంగా నిలబెట్టుకొని, అభివృద్ధిలో అగ్ర పథాన నిలిపాము అని కేటీఆర్ తెలిపారు. ఆత్మగౌరవం, అభివృద్ధిని పర్యాయపదాలుగా మార్చుకొని ఇతర రాష్ట్రాలకి ఆదర్శంగా ఉండేలా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాము. కోట్లాది గొంతుకలు, హృదయాలు తెలంగాణ ఆత్మగౌరవం, తెలంగాణ గుర్తింపు కోసం పోరాడుతున్నాయి కాబట్టే ఇది సాధ్యమైంది. ఎప్పటిలానే బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల కోసం నిలబడి పోరాడుతుంది. ఇప్పటికైనా అడ్డగోలు అసత్యాలను, దుష్ప్రచారాలను మానుకోవాలి. పడతాం, లేస్తం, తెలంగాణ కోసమే పోరాడుతాం కానీ తలవంచం ఎన్నటికైనా ఎప్పటికైనా అని కేటీఆర్ తేల్చిచెప్పారు.

## ట్రంప్ హత్య కుట్రలో... పాక్ జాతీయుడి అరెస్ట్

వాషింగ్టన్ ఆగస్ట్ 7 (నిఘా న్యూస్) ఇరాన్‌తో లింకులు ఉన్న పాకిస్థానీ జాతీయుడిని అమెరికా అరెస్టు చేసింది. అమెరికా రాజకీయవేత్తలను హత్య చేసేందుకు ఆ పాక్ వ్యక్తి ప్లాన్ వేసినట్లు న్యూయార్క్ ఫెడరల్ కోర్టు పేర్కొన్నది. రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థి డోనాల్డ్ ట్రంప్‌ను హత్య చేసేందుకు అతను ప్లాన్ వేసినట్లు అనుమానిస్తున్నారు. పాక్‌కు చెందిన అసిఫ్ రాజా మెర్చంట్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతనిపై అభియోగాలు నమోదు అయినట్లు అమెరికా అటార్నీ జనరల్ మెర్రిక్ గార్లాండ్ తెలిపారు. జనరల్ ఖాసిమ్ సోలేమాని హత్య తర్వాత అమెరికా ప్రభుత్వాధికారులపై ఇరాన్ టార్గెట్ చేసినట్లు తెలుస్తోందన్నారు . పాకిస్థాన్ జాతీయుడ్కైన అసిఫ్ రాజా కిరాయి హత్యలకు పాల్పడేందుకు సిద్ధమైనట్లు ఎఫ్‌బీఐ చీఫ్ క్రిస్టోఫర్ వ్రే తెలిపారు.అసిఫ్ రాజాకు ఇద్దరు భార్యలు ఉన్నారు. ఒకరు పాకిస్థాన్‌లో,మరొకరు ఇరాన్‌లో ఉన్నారు. రెండు దేశాల్లోనూ అతనికి పిల్లలు కూడా ఉన్నారు. అసిఫ్ వేసిన ప్రణాళికలు స్పై థ్రిల్లర్‌ను తలపిస్తున్నట్లు కోర్టు తన తీర్పులో పేర్కొన్నది. డాక్యుమెంట్లను దొంగలించడం, యూఎస్బీ డ్రైవర్లను చోరీ చేయడం, నిరసనలు చేపట్టడం, ప్రభుత్వ అధికారులను చంపడం లాంటి లాన్ వేశారు. అన్ని ప్రణాళికలకు కోడ్‌లు ఉన్నట్లు కోర్టు తెలిపింది. ఇటీవల పెన్సిల్వేనియాలో ట్రంప్‌పై జరిగిన హత్యాయత్నానికి అసిఫ్‌తో లింకు లేదు. కానీ ఆ తరహా అటాక్‌లక ప్లాన్ వేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అండర్‌కవర్ ఎఫ్‌బీఐ ఏజెంట్ల ద్వారా హత్యలకు ప్లాన్ వేసినట్లు న్యూయార్క్ ఎఫ్‌బీఐ ఫీల్డ్ ఆఫీస్ అసిస్టెంట్ డైరెక్టర్ క్రిస్టీ కర్టిస్ తెలిపారు.

## జగన్ అక్రమాస్తుల కేసు విచారణ వాయిదా

మొదటి పేజీ తరువాయి

వ్యక్తం చేసింది. వెంటనే విచారణకు హాజరుకు రప్పించాలని ఆదేశాలు జారీ చేయగా విచారణను మధ్యాహ్నానికి వాయిదా వేసింది. తిరిగి కోర్టు ప్రారంభం అయిన తరువాత విచారణ ప్రారంభం కాగా అదనపు సొలిసిటర్ జనరల్ (ఏఎస్‌జీ) అందుబాటులో లేరని జస్టిస్‌కు ప్రతివాదులు వివరించారు. దీంతో కేసును నవంబర్ 11కు వాయిదా వేశారు. ఇలాంటి కేసుల విచారణలో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం చేపట్టాలని సూచించారు. ఇప్పటికే మార్గదర్శకాలు ఉన్నందున వాటిని అనుసరించాల్సిందేనని, అవే మార్గదర్శకాలు సీబీఐకి కూడా వర్తిస్తాయని జస్టిస్ సంజీవ్ ఖన్నా స్పష్టం చేశారు.

## హంతకులకు అండగా నిలిచిన పోలీసులు

మొదటి పేజీ తరువాయి

అందజేశారు. ఈ సందర్భంగా తన తండ్రి హత్య కేసులో జరిగిన అన్యాయాన్ని, వివేకా హత్య తదనంతర పరిణామాలను వివరించారు. గత ప్రభుత్వ హయాంలో స్థానిక పోలీసులు హంతకులకు అండగా నిలిచారని ఆరోపించారు . హంతకులకు అండగా నిలిచిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. విచారణ సమయంలో కేసును నీరుగార్చేలా వ్యవహరించారని ఫిర్యాదు చేశారు. సీబీఐ అధికారులపై తప్పుడు కేసుతో పాటు సాక్షులను బెదిరించారని వాపోయారు.ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ సీబీఐ విచారణ ఉన్నందున ప్రభుత్వం తరుపున పూర్తి సహకారం ఉంటుందని మంత్రి వివరించారు. దోషులకు శిక్షపడేలా చూసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని వెల్లడించారు. తప్పు చేసిన పోలీసులను వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు.

# 25 వేల ఎకరాల అక్రమ రిజిస్ట్రేషన్లు

మొదటి పేజీ తరువాయి



ఎక్కువ మంది పిల్లలు ఉంటే అనర్హత వేటు నిబంధన ఎత్తివేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ నిబంధన ఎత్తివేసేలా చట్ట సవరణ బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. సర్వే రాళ్లపై జగన్ బొమ్మ, పేరు తొలగించాలని పలువురు మంత్రులు సూచించారన్నారు. బొమ్మల పిచ్చితో నాటి సీఎం రూ.700 కోట్లు వాడేశారని మంత్రులు అన్నారని తెలిపారు. మావోయిస్టులపై మరో ఏడాది నిషేధం విధించేలా క్యాబినెట్ తీర్మానం చేసింది. వైకాపా ప్రభుత్వం, గతంలో తెదేపా హయాంలో చేపట్టిన మద్యం విధానాలపై చర్చ జరిగింది. ఎక్సైజ్ విధానంలో అక్రమాలకు తావులేకుండా మార్పులు, చేర్పులపైనా చర్చించారు. అక్టోబర్ నుంచి కొత్త మద్య విధానం అమల్లోకి రానుందని అన్నారు. మత్స్యకారుల ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా ఉన్న 217 జీవోను రద్దు చేస్తూ కేబినెట్ నిర్ణయించిందని పార్థసారథి తెలిపారు. సర్వే రాళ్లపై జగన్ బొమ్మ, పేరు తొలగించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రాజముద్ర ఉన్న కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీకి నిర్ణయం తీసుకుంది. జగన్ బొమ్మలతో ఉన్న పాస్ పుస్తకాలను వెనక్కి తీసుకోనుంది. రీ సర్వేపై క్యాబినెట్‌లో రెవెన్యూశాఖ నోట్ సమర్పించింది. దీనివల్ల తలెత్తిన వివాదాలపైనా చర్చ జరిగింది. గత ప్రభుత్వ విధానం వల్ల రీ%-%సర్వేపై ఆందోళన ఉందని మంత్రులు తెలిపారు. భూయజమానుల్లో ఆందోళనతో గ్రామాల్లో వివాదాలు పెరుగుతాయని మంత్రులు అభిప్రాయపడ్డారు. రీ%-% సర్వే ప్రక్రియను పక్కన పెట్టాలని నిర్ణయించామని తెలిపారు. గ్రామాలవారీగా రెవెన్యూ సదస్సులు నిరర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. నేషనల్ మెడికల్ కమిషన్ నిబంధనలకు అనుగుణంగా విజయనగరం, రాజమహేంద్రవరం, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాలలో 150 సీట్లతో నిర్మించిన కొత్త వైద్య కళాశాలల్లో గతంలో మంజూరైన పోస్టులకు అదనంగా మరో 380 పోస్టులు భర్తీ చేయాలన్న ప్రతిపాదనను ఆమోదించింది. ఫేజ్%-%2కింద పాడేరు, మార్కాపురం, పులివెందుల, ఆదోని, మదనపల్లెలో నిర్మించిన వైద్య కళాశాలల్లో 2024%-%25 విద్యాసంవత్సరానికి సంబంధించి 100 సీట్లతో మొదటి సంవత్సరం ఎంబీబీఎస్ కోర్సు ప్రారంభించడానికి చేసిన ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. గుజరాత్‌లో ఉన్న పీపీపీ మోడల్‌ను అధ్యయనం చేయాలని సీఎం సంబంధిత శాఖల మంత్రులు, అధికారుల్ని ఆదేశించారని వెల్లడిరచారు. జీవో నంబర్ 40 రద్దు కోసం జలవనరుల శాఖ చేసిన ప్రతిపాదనకు ఆమోదం లభించింది. మే 11, 2023న జారీ చేసిన జీవో 40 ప్రకారం నంద్యాల జిల్లా సున్నిపెంట గ్రామ పంచాయతీకి కేటాయించిన 280.74 ఎకరాల భూమిని రద్దు చేస్తూ.. దాన్ని తిరిగి నీటిపారుదల శాఖకు బదలాయించే ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం. ఈ భూమిని అన్ని చట్టాలను పరిగణనలోకి తీసుకొని శ్రీశైలం దేవాలయాన్ని అభివృద్ధి చేసేందుకు రూపొందించిన మాస్టర్ ప్లాన్‌కు వినియోగించుకోవాలని సూచన చేశారు. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు తక్కువగా ఉండటంపై చర్చించాం. రాష్ట్ర భవిష్యత్తులో యువత జనాభా తగ్గిపోనుంది. ఎక్సైజ్ శాఖలో మెరుగైన విధానాలు ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. ఇతర రాష్ట్రాల్లో ఉన్న విధానాలను అధ్యయనం చేయాలని నిర్ణయించాం' అని మంత్రి పార్థసారథి వివరించారు. ఈ క్రమంలో ముగ్గురు పిల్లలున్న వ్యక్తులు స్థానిక సంస్థలు, సహకార సంఘాల ఎన్నికల్లో పోటీ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు ముగ్గురు పిల్లలుంటే పోటీకి అనర్హత అనే నిబంధనను తొలగించేందుకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఈ మేరకు బిల్లుకు మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. వచ్చే అసెంబ్లీ సమావేశంలో ఇద్దరు పిల్లలే ఉండాలన్న నిబంధనను తొలగిస్తున్నట్టుగా ప్రభుత్వం బిల్లు ప్రవేశపెట్టనుంది. నిబంధనను రద్దు చేస్తామంటూ ఎన్నికల సమయంలో కూటమి హామీ కూడా ఇచ్చింది. ఏపీలో జనాభా సంఖ్య రోజు రోజుకూ తగ్గుతోందన్నారు. జాతీయ సగటుతో పోల్చినా ఏపీలో జనాభా సంఖ్య తక్కువగానే ఉందన్నారు. యువత తగ్గిపోతోందన్న సర్వేలు వస్తున్నాయని అన్నారు. ఇద్దరి పిల్లల కంటే ఎక్కువ మంది ఉంటే పోటీ చేయకూడదని స్థానిక సంస్థల్లో నిబంధన ఉందని.. ఇలాంటి నిబంధనలను రద్దు చేస్తూ బిల్లుకు ఆమోదం తెలిపామన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో జనాభా పెరుగదల అవసరమని చెప్పుకొచ్చారు. పిల్లల సంఖ్యపై నిషేధాలు ఉండకూడదని కేబినెట్ భావిస్తోందని మంత్రి వెల్లడిరచారు. మరోవైపు గత ప్రభుత్వంలో ఎక్సైజ్‌లో జరిగిన అవతవకలపై కేబినెట్ భేటీలో చర్చ జరిగింది. 2014%-19, 2019-%24 ప్రభుత్వాల్లో ఎక్సైజ్ పాలసీలపై చర్చించారు. గత ప్రభుత్వం దోపిడీకే ఎక్సైజ్ పాలసీ రూపొందించిందని కేబినెట్ అభిప్రాయపడిరది. దీంతో ప్రస్తుత ఎక్సైజ్ పాలసీని తొలగించి, కొత్త ఎక్సైజ్ పాలసీ రూపొందించేందుకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మరోవైపు ఎక్సైజ్ ప్రొక్యూర్మెంట్ పాలసీలో కూడా మార్పులు తీసుకు రావాలని కేబినెట్ సూచన చేసింది. ఇక మత్స్యకారులకు నష్టం చేకూర్చేలా గత ప్రభుత్వం తీసుకొచ్చిన 217 జీవో రద్దు కేబినెట్ రద్దు చేసింది. మావోయిస్టులపై నిషేధం పొడిగిస్తూ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గ్రామాల్లో చెరువులను.. కుంటలను బహిరంగ వేలం వేయాలని గత ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. మత్స్యకారుల సంక్షేమం, జీవన ప్రమాణాలు పెంచడం, మత్స్య సంపద పెంచే అంశంపై అధ్యయనం చేయాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఎక్సైజ్ శాఖను ఏకీకృత పర్యవేక్షణకు నిర్ణయం తీసుకున్నామన్నారు. మెరుగైన ఎక్సైజ్ పాలసీన రూపొందిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం సరఫరా చేసిన మద్యం వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతిన్న దన్నారు. ఇకపై ప్రముఖ బ్రాండ్లను ఏపీ మార్కెట్టులోకి తెస్తామన్నారు. అక్టోబర్ నుంచి కొత్త ఎక్సైజ్ పాలసీ అమలు చేయనున్నట్లు తెలపారు. మద్యం ధరలు తగ్గిస్తామన్నారు. గత ప్రభుత్వ మద్యం విధానాల వల్ల రూ. 18 వేల కోట్ల మేర నష్టం వాటిల్లిందన్నారు. మద్యం ఉత్పత్తి నుంచి అమ్మకాల వరకు గత ప్రభుత్వం గుత్తాధిపత్యం ఉండేలా విధానాన్ని రూపొందించిందని మంత్రి వర్గం అభిప్రాయపడిరదన్నారు. భూ సమస్యల పరిష్కారానికి త్వరలో రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. వివాదంలో ఉన్న రిజిస్ట్రేషన్ల పునః పరిశీలన చేయాలని నిర్ణయించామన్నారు. ఇప్పటి వరకు 25 వేల ఎకరాలు రిజిస్ట్రేషన్లు చేశారన్నారు. మూడు నెలల పాటు అసైన్డ్, 22%-%ఏ రిజిస్ట్రేషన్లు విచారణ చేపడతామని తెలిపారు. మూడు నెలల పాటు విచారణ పూర్తయ్యేంత వరకు 22%-%ఏ భూముల రిజిస్ట్రేషన్లు నిలిపేస్తామని స్పష్టం చేశారు.

## వైసీపీకి పిఠాపురం దొరబాబు రాజీనామా

మొదటి పేజీ తరువాయి

తెలిపారు. రాజకీయ స్వలాభం కోసం కాదని, పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని చెప్పుకొచ్చారు. ఎలాంటి పదవులు ఆశించడం లేదని, ప్రజలకు మంచి జరగాలన్నదే తన కోరిక అని స్పష్టం చేశారు. గత కొద్ది రోజులుగా ఆయన పార్టీ వీడుతున్నట్లు వార్తలు వచ్చాయి. కొంత మంది వాటిని కొట్టిపారేయగా మరికొంతమంది నిజమే అంటూ నియోజకవర్గంలో చర్చించుకున్నారు. అయితే తాజాగా పెండెం దొరబాబు ప్రకటనతో ఉత్కంఠకు తెరదించినట్లయ్యింది. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిలోని ఏదో ఒక పార్టీలో తాను చేరుతానని మాజీ ఎమ్మెల్యే దొరబాబు స్పష్టం చేశారు. అన్నీ పార్టీల నుంచి ఆహ్వానాలు ఉన్నాయని, అనుచరులతో చర్చించిన తర్వాతే భవిష్యత్తు నిర్ణయం ప్రకటిస్తానని చెప్పారు. పిఠాపురం నియోజకవర్గ ప్రజలతో 25ఏళ్లుగా మమేకమై ఉన్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. తన వెంట ఇప్పటివరకూ నడిచిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. తనకు వెన్నుపోటు రాజకీయాలు తెలియవని చెప్పారు. పిఠాపురంలోనే ఉండి ప్రజలకు సేవ చేస్తానని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌తో తనకు ఎలాంటి ఇబ్బందులు లేవని వెల్లడిరచారు. ఇటీవల జరిగిన ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఘోర ఓటమి తర్వాత ముఖ్య నేతలు ఒక్కొక్కరుగా ఆ పార్టీని వీడుతున్నారు. ఇప్పటికే ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలు పార్టీని వీడగా ఇప్పుడు ఆ లిస్టులో పెండెం దొరబాబు చేరారు. 2024ఎన్నికల్లో తనకు కాదని పిఠాపురం నియోజకవర్గం సీటు వంగా గీతకు ఇవ్వడంపై ఆయన అసంతృప్తిగా ఉన్నారు. వంగా గీతపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ 70 వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందిన విషయం తెలిసిందే. అయితే పార్టీలో తనకు సరైన గుర్తింపు లేకపోవడంతోనే వైసీపీకి రాజీనామా చేసినట్లు దొరబాబు వెల్లడిరచారు. మరో వైసీపీ ముఖ్య నేత మాజీ మంత్రి శిద్దా రాఘవరావు ఇప్పటికే వైసీపీకి రాజీనామా చేశారు. చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీలో ఆయన చేరే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. 2014లో టీడీపీ తరఫున పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచిన శిద్దా రాఘవరావు మంత్రి పదవి కూడా దక్కించుకున్నారు. తర్వాత 2019లో ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం వైసీపీలో చేరి 2024ఎన్నికల్లో ఎమ్మెల్యే సీటు ఆశించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆయనకు మొండి చేయి చూపించడంతో ఇటీవల రాజీనామా చేశారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మద్దాలి గిరి, పొన్నూరు మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య సైతం ఇటీవల వైసీపీకి గుడ్ బై చెప్పారు. 2019లో ఎమ్మెల్యేగా గెలిచిన మద్దాలి గిరి వైసీపీకి మద్దతు తెలిపారు. 2014 ఎన్నికల్లో జగన్ ఆయనకు ఎమ్మెల్యే సీటు కేటాయించలేదు. మనస్తాపం చెంది పార్టీని వీడారు. పొన్నూరు మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య సైతం ఈ మధ్యనే ఫ్యాన్ పార్టీకి రాజీనామా చేశారు. రోశయ్య ఇటీవల గుంటూరు లోక్‌సభ స్థానానికి పోటీ చేసి ఓడిపోయారు. కూటమి భారీ సీట్లు గెలుచుకోవడంతో ఆయన కూడా కూటమి వైపు చూస్తున్నట్లు తెలుస్తోంది.

## పెట్టుబడుల కోసం... రేవంత్ రౌండ్ టేబుల్ సమావేశం

మొదటి పేజీ తరువాయి

సీఎం రేవంత్ రెడ్డి ముచ్చెర్లలో ఏర్పాటు చేయబోయే పోర్ట్ సిటీని ప్రచారం చేస్తున్నారు. ఇప్పుడున్న మూడు సిటీల్లో భారీగా కాలుష్యం, ట్రాఫిక్ ఇబ్బందులు ఉన్నందున చాలా కంపెనీలు రావడానికి ఇబ్బంది ఎదురవుతోంది. అందుకే నాల్గో సిటీని తెరపైకి తీసుకొచ్చిన రేవంత్ రెడ్డి పారిశ్రామికవేత్తలకు పరిచయం చేస్తున్నారు. అక్కడ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్‌తోపాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్టు పేర్కొంటున్నారు. మెడికల్, టూరిజం, స్పోర్ట్స్,సాఫ్ట్‌వేర్, ఫార్మా విభాగాలు అక్కడ ఎస్టాబ్లిష్ చేస్తామని వారికి హామీ ఇస్తున్నారు. న్యూయార్క్ లోని కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలతో రేవంత్ రెడ్డి సమావేశ మయ్యారు. ఫార్మా, బయోటెక్, ఐటీ, టెక్నాలజీ, షిప్పింగ్, ఈవీ రంగాలకు చెందిన కంపెనీ ప్రతినిధులు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు, వారికి కావాల్సిన ఎమినిటీస్ గురించి చర్చించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చే వారికి ఎలాంటి సమస్య రాకుండా చూస్తామని, కంపెనీ విస్తరణ ప్రక్రియను కూడా సులభతరం చేస్తామని హామీ ఇచ్చారు. ఒక్క హైదరాబాద్ కాకుండా తెలంగాణలోని చాలా జిల్లాలు పారిశ్రామిక ఎదుగుదలకు అవకాశాలు ఉన్నాయని వాటిని క్లస్టర్లుగా విభజించి ప్రగతిపథంలోకి తీసుకొస్తా మన్న రేవంత్. అందుకే పారిశ్రామికవేత్తలంతా తెలంగాణ వస్తే కలిసికట్టుగా పని చేసి అన్నిరంగాల్లో తెలంగాణను నెంబర్ వన్‌లో నిలుపుదామని పిలుపునిచ్చారు. అనంతరం పలు కంపెనీలు తెలంగాణలో పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నట్టు ఒప్పందలపై సంతకాలు చేశాయి. అలాంటి వాటిలో బయో ఫ్యూయల్స్ తయారీ సంస్థ స్వచ్ఛ్ బయో ఒకటి. తెలంగాణ సెకండ్ జనరేషన్ సెల్యులోసిక్ బయో ఫ్యూయల్ ప్లాంట్‌ను ఏర్పాటుకు ఓకే చెప్పింది. తొలి దశలో వెయ్యి కోట్ల పెట్టుబడిలో ప్లాంట్ నిర్మించనున్నారు. ఈ ప్లాంట్ నిర్మాణంతో 500 మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగాలు లభించ నున్నాయి. తెలంగాణలో ఆర్సీసియం కంపెనీ తొలిసారిగా విస్తరించేందుకు ఓకే చెప్పింది. ఈ కంపెనీ రాకతో 500 మందికి ఉద్యోగ అవకాశాలు దొరబోతున్నాయి. హెచ్‌సీఏ హెల్త్‌కేర్ అనే సంస్థ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ సంస్థ ఇప్పటికే 2024 మార్చిలో ఇంక్యుబేషన్ ఫెసిలిటీని స్టార్ట్ చేసింది. ట్రైజిన్ టెక్నాలజీస్ కంపెనీ హైదరాబాద్‌లో తమ ఏఐకు సంబంధించిన ఇన్నోవేషన్ అండ్ డెలివరీ సెంటర్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. వచ్చే మూడేళ్లలో వెయ్యి మందికిపైగా ఉద్యోగులను నియమించుకోనుంది. ఆరు నెలల్లోనే కంపెనీ వర్క్ ప్రారంభం కానున్నాయి.

## జగన్‌కు బుల్లెట్ ప్రూఫ్... జామర్ వెహికల్ పునరుద్ధరణ

మొదటి పేజీ తరువాయి

చేసింది. దీనిపై కౌంటర్ వేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు.. తదుపరి విచారణ మూడు వారాలకు వాయిదా వేసింది. వైసీపీ అధినేత వైఎస్ జగన్ భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడొద్దని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. తనకు జడ్ ప్లస్ కేటగిరీని కుదించడాన్ని సవాలు చేస్తూ వైఎస్ జగన్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జూన్ 3వ తేదీకి తనకు ఉన్న భద్రతను పునరుద్ధరించాలని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు ఏపీ ప్రభుత్వానికి కీలక సూచనలు చేసింది. వైఎస్ జగన్‌కు మంచి బుల్లెట్ ప్రూఫ్ వాహనం ఎందుకు ఇవ్వడం లేదని ఏపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. జగన్‌కు మరో బుల్లెట్ ప్రూఫ్ వాహనం కేటాయించాలని సూచించింది. జామర్ ఏర్పాటుపై కూడా స్పష్టత ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇందుకు స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం జగన్‌కు జామర్ వెహికల్స్‌ను కూడా కేటాయిస్తామని వివరించింది. మాజీ ముఖ్యమంత్రికి ప్రభుత్వం భద్రత కల్పించాల్సిందేనని స్పష్టం చేసింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది. అసెంబ్లీ ఎన్నికల అనంతరం తనకు భద్రతను తగ్గించేశారని, ప్రాణహాని ఉన్నందున ఎన్నికల ఫలితాలకు ముందున్న భద్రతను పునరుద్ధరించాలని కోరుతూ వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏపీ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తనకు అందించిన భద్రత ప్రాముఖ్యతను జగన్ గుర్తుచేశారు. తన పదవికున్న సున్నితమైన స్వభావం, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల దృష్ట్యా తనకు భద్రత అత్యంత కీలకమని పేరొన్నారు. సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక ఆశ్చర్యకరంగా నెల రోజుల్లోనే తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే భద్రతను తగ్గించారని పిటిషన్‌లో పేరొన్నారు. జడ్ ప్లస్‌గా ఉన్న తన భద్రతను తగ్గించడంతో పాటు భద్రతా సిబ్బంది సంఖ్యను కూడా భారీగా తగ్గించేశారని ఆరోపించారు. ప్రస్తుతం తనకు అన్ని వేళలా కేవలం ఇద్దరు భద్రతాధికారులు మాత్రమే ఉన్నట్టు పేర్కొన్నారు. గతంలో తనకు 139 మంది భద్రతా సిబ్బంది ఉండగా.. దాన్ని 59కి కుదించారని, దీన్ని పునరుద్ధరించాలని జగన్ తన పిటిషన్‌లో కోరారు.

## ప్రకాశం బ్యారేజీ వద్ద ప్రజలతో చంద్రబాబు సెల్ఫీలు

విజయవాడ ఆగస్ట్ 7(నిఘా న్యూస్) ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణమ్మ పరవళ్లు చూసిన సిఎం చంద్రబాబు పలుకించి పోయారు. ఎన్నాళ్లకెన్నాళ్లకు మళ్లీ జలకళ వచ్చిందంటూ పొంగిపోయారు. కాసేపు అక్కడే ఆగి ఆ దృశ్యాలను చూస్తూ ఉండిపోయారు. విజయవాడలో చేనేత దినోత్సవ వేడుకలు ముగించుకుని ఉండవల్లి వెళ్తూ ప్రకాశం బ్యారేజీపై కాన్వాయ్ ఆపి సీఎం చంద్రబాబు నాయుడు కిందకు దిగారు. బ్యారేజీ వద్ద కృష్ణమ్మ పరవళ్లను ఆసక్తిగా తిలకించారు. వరద ప్రవాహాన్ని చూసేందుకు బ్యారేజీ వద్దకు వచ్చిన సందర్శకులను దగ్గరకు పిలిచి మరీ చంద్రబాబు మాట్లాడారు. సందర్శకులతో చంద్రబాబు సెల్ఫీలు దిగారు. కృష్ణమ్మ జలకళ ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. నీటి ప్రవాహాన్ని చూస్తుంటే ఎంతో సంతృప్తిగా ఉందంటూ ఆయన సంతోషం వ్యక్తం చేశారు. స్వయంగా ముఖ్యమంత్రి తమ దగ్గరకు వచ్చి మాట్లాడడంతో సందర్శకులు ఆశ్చర్యానికి గురయ్యారు. చాలా సంతోషంగా ఉందని అన్నారు. కృష్ణమ్మకు జలకళ రావడం చూసి ఎంతో సంతోషిస్తున్నట్లు తెలిపారు. ఈ నీటి ప్రవాహాన్ని చూస్తుంటే ఎంతో సంతృప్తిగా ఉందంటూ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల ప్రాజెక్టు గేట్లు ఎత్తివేయడంతో ప్రకాశం బ్యారేజీకి వరద పోటెత్తుతోంది. దీంతో బ్యారేజీలోని మొత్తం 70 గేట్లను ఎత్తి 73,227 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. మరోవైపు కాల్వల ద్వారా 13,477 క్యూసెక్కుల నీటిని విడిచిపెడుతున్నారు. సాయంత్రం లేదా రాత్రికి లక్షన్నర క్యూసెక్కులకు చేరుకునే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. గేట్లు ఎత్తిన నేపథ్యంలో కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తున్నారు. దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. కాల్వల ద్వారా విడుదల చేసే వరదనీరు పూడిక ప్రభావంతో రోడ్లపైకి చేరుకోకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

## నీట మునిగిన రామాలయ ప్రాంతం

భద్రాద్రి కొత్తగూడెం ఆగస్ట్ 7(నిఘా న్యూస్) ఇరిగేషన్ అధికారులపై మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రామాలయం అన్నదాన సత్రం వద్ద వరద నీరు నిలవడంపై మండిపడ్డారు. మంత్రి ఆదేశాలను గోదావరి నది కరకట్ట స్లూయిజ్ లాక్‌లను ఎత్తి పట్టణంలోని వర్షపు నీటిని గోదావరిలోకి ఇరిగేషన్ అధికారులు విడుదల చేశారు. ఈ క్రమంలో ఉదయం నుంచి నీటిలో మునిగి వున్న రామాలయ ప్రాంతం వాసులకు ఉపశమనం కలిగన్లట్కైంది. కాగా.. గోదావరి నీటిమట్టం 33 అడుగులు ఉండటంతో లాక్‌లను అధికారులు ఎత్తివేశారు. మళ్లీ గోదావరి ప్రవాహం 36 అడుగులకు చేరితేనే లాకులను మూసివేయనున్నారు. కాగా భద్రాచలంలో ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురుస్తోంది. ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంతో రామాలయం పరిసర ప్రాంతాల్లో వరద నీరు పోటెత్తింది. పట్టణంలోని వర్షపు నీరు డ్రెయినేజ్ నీరు మోటార్లతో ఎత్తిపోయక పోవడంతో వరద నీరు నిలిచిపోయింది. దేవస్థానం ఆలయం అన్నదాన సత్రంలోకి చేరిన వరద నీరు చేరింది. దీంతో అన్నదానం సత్రాన్ని మూసివేశారు. భక్తులకు పాకెట్‌ల ద్వారా అన్నదానానికి ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. గోదావరి నది కరకట్ట స్లూయిజ్‌ల నుండి వర్షపు నీటిని పంప్ చెయ్యక పోవడంతో రామాలయ ప్రాంతం నీట మునిగింది. విషయం తెలిసిన మంత్రి తుమ్మల. అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో గోదావరి నది కరకట్ట స్లూయిజ్ లాక్‌లను ఎత్తి పట్టణంలోని వర్షపు నీటిని గోదావరిలోకి విడుదల చేయడంతో రామాలయ ప్రాంతం వాసులకు ఉపశమనం కలిగింది. మరోవైపు భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న శ్రీ కుసుమ హరినాథ్ బాబా మందిరంలో ఈశాన్య మండపానికి బీటలు వారాయి. భారీ వర్షాల కారణంగా ఈశాన్యం మండపం కూలడానికి సిద్ధంగా ఉంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండప అడుగుభాగం పూర్తిగా దెబ్బతిన్నది. కింద భాగం పెచ్చులు ఊడి కింద పడటంతో తృటిలో భారీ ప్రమాదం తప్పింది. విషయం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అక్కడకు చేరుకుని సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మండపాన్ని పూర్తిగా తీసివేసి పరిస్థితి చక్కదిద్దాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఎటువంటి ప్రమాదం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు జిల్లా కలెక్టర్ పాటిల్ ఆదేశాలు జారీ చేసింది.



గోకవరం పోలీస్ స్టేషన్ ను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్. డిఎస్పి శ్రీనివాసులు, కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగ మురళి హాజరైనారు. స్టేషన్ విధి విధానాలు, శాంతి భద్రతల గురించి ప్రస్తుత ఎస్సై పవన్ కుమార్ ని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా గంజాయి, నేరాలను అరికట్టాలని సూచించారు.

*-గోకవరం, ఆగస్టు 7 (నిఘ న్యూస్):*

## రహదారి గుంతలలో వరి నాట్లు

### అవిరిపూడి గ్రామంలో సిపిఎం నేతల నిరసన



**పామర్రు, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** మొవ్వ మండలం అవురిపూడి గ్రామ అడ్డ రోడ్డు నుండి కోసూరు వరకు వెళ్లే జిల్లా పరిషత్ రోడ్డు గుంతలతో శిధిలమై వాహనదారులకు ఇబ్బందిగా ఉన్నది. ఈ రోడ్డు నిర్మాణం చేసి 10 సంవత్సరాలు అయినది. వర్షాలు కురిసినప్పుడు గుంతలలో నీరు నిల్వ ఉండటం వలన వాహనదారులు స్కిడ్ అయ్యి ప్రమాదాలు జరుగుచున్నవి. అవురిపూడి పాలంకిపాడు గ్రామాల మధ్య రెండు కిలోమీటర్లు పూర్తిగా శిథిలమైంది. ప్రతిరోజు విజయవాడ నుండి కాజ వరకు ఆర్టీసీ బస్సు సర్వీసులు నడుపుతున్నారు. పాలంకిపాడు నుండి నిమ్మకూరు హై స్కూల్ కు విద్యార్థులు సైకిళ్లపై ప్రతిరోజు వెళు తున్నారు. వ్యవసాయదారులు, ఇతర వాహనదారులు గుంతల వలన ప్రమాదాలు జరుగుచున్నవి. గత కొన్ని సంవత్సరం నుండి అధికారులకు విన్నవించిన ఫలితం కానరాలేదు. వెంటనే రోడ్డు నిర్మించాలని సిపిఎం మండల నాయకులు శీలం నారాయణరావు గ్రామస్తులతో కలిసి రోడ్డుపై ఉన్న గుంతల్లో వరి నాట్లు వేసి నిరసన తెలిపినారు. ఈ కార్యక్రమంలో మాగంటి. రామకృష్ణ, నాగరాజు, కేలం రాంబాబు, ఈడే వెంకటేశ్వరరావు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి: ఎస్ఐ




**లోకేశ్వరం, ఆగష్టు 7 (నిఘా న్యూస్):** మండల కేంద్రం లోకేశ్వరంతో పాటు గ్రామాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని బుధవారం ఎస్ఐ సక్రియా నాయక్ సూచించారు. జిల్లాలో దోపిడీలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. దుకాణాదారులు, పెట్రోలు బంకు యజమానులు, మద్యం దుకణాల వద్ద తప్పకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఇదివరకే కలిగి ఉన్న వారు వాటి నిర్వహణను పట్టించుకోవాలని కోరారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవం




**నాచారం, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** ఉప్పల్ సెక్టార్ నాచారం ఎర్రకుంటలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లిపాలు పిల్లలకు అమృతంతో సమానమని ఐసిడిఎస్ సూపర్ వైజర్ వెంకట రమణ పేర్కొన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలని గర్భిణీలు, బాలింతలకు తల్లిపాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి తల్లిపాలలో క్యాల్షియం అధికంగా ఉంటుందని తెలియజేశారు. తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని, తప్పనిసరిగా బిడ్డలకు తల్లులు పాలు ఇవ్వాలన్నారు. ఆరు నెలల వరకు ఎలాంటి ద్రవపదార్థాలు త్రాగించవద్దని సూచించి తల్లిపాలు మాత్రమే పట్టాలని తెలిపారు. దీని వల్ల పిల్లలు చురుగ్గా మానసికంగా శారీరకంగా దృఢంగా ఎదుగడంతో పాటు జ్ఞాపకశక్తి పెరుగుతుందని, ఆరు నెలలు నిండిన తర్వాత బిడ్డకు అనుబంధ ఆహారంతో పాటు 2 సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగించాలని తల్లులకు సూచించారు. అనంతరం సామూహిక శ్రీమంతాలు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ఐ.సి.డి.ఎస్ సూపర్‌వైజర్ వెంకట రమణ బస్తీదవాఖానా డాక్టర్ అనురాధ మేడమ తల్లులు అంగనేవాడి టీచర్స్, ఏఎన్ఎం ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## పొదుపుతోనే కుటుంబాలలో వెలుగులు



**లోకేశ్వరం, ఆగష్టు 7 (నిఘా న్యూస్):** పొదుపుతోనే బంగారు భవిష్యత్తు ఉంటుందని భైంసా సబ్ డివిజనల్ పోస్టల్ ఇన్స్పెక్టర్ దిలీప్ కుమార్ అన్నారు. బుధవారం లోకేశ్వరం మండలం రాజురలో తపాల సేవలపై ఖాతాదారులకు అవగాహన కల్పించారు. అతితక్కువ ప్రీమియంతో రూ. 10 లక్షల నుంచి రూ. 15లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఆడపిల్లల కోసం సుకన్య సమృద్ధి, యువకుల కోసం పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యాలు కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి డివిజన్ లో..

# స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఫంక్షన్ హాల్ ఏర్పాటు

### ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి



**ఉప్పల్, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం మరోసారి భారీగా నిధులు మంజూరు కానున్నాయి. నియోజకవర్గంలోని అన్ని డివిజన్ లలో మల్టీపర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లు మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ లను ప్రభుత్వం నిర్మించనుంది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని పరమేశ్వర్ రెడ్డి కలిసి భగాయత్ లే అవుట్ సమస్యలు, ఉప్పల్ నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఎన్నో ఏళ్లుగా పెండింగులో ఉన్న అభివృద్ధి, కల్పించాల్సిన సౌకర్యాలు, నిర్మించాల్సిన భవనాలు, ఏర్పాటు చేయాల్సిన కాంప్లెక్స్‌లు, ఇతర వాటికి సంబంధించిన అనేక అంశాలను ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి వివరించారు. ప్రతి డివిజన్ లోనూ స్థలాలను గుర్తించండి ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ లో మల్టీపర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లు, మల్టీపర్పస్ ఫంక్షన్ హాళ్లను నిర్మించేందుకు కావాల్సిన స్థలాలను గుర్తించాలని వేం నరేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రతి డివిజన్లో అన్ని రకాల అభివృద్ధి పనులతో పాటు క్రీడా ప్రాంగణాలు మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ లను నిర్మించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. లే అవుట్ లోని ఎనిమిదిన్నర ఎకరాల్లో మల్టీ పర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఫంక్షన్ హాల్ నిర్మాణం కూడా చేసేలా కృషి చేయనున్నట్లుగా నరేందర్ రెడ్డి తెలిపారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో 11వ వార్డు



**తూప్రాన్, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ పరిధిలో గల 11వ వార్డులో పడాల పల్లికి వచ్చే దారిలో డివైడర్ ఇరువైపులా కాస్త వర్షం పడితే చాలు బురదమయంగా మారిపోతుంది. గుంతలతో కూడిన రోడ్డు మరీ అధ్వానంగా తయారైంది. తక్షణమే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని వార్డు నాయకులతో 11వ వార్ కౌన్సిలర్ అందజేయడం జరిగింది. ఊరిలో కొత్తగా వేసిన సిసి రోడ్లపై స్పీడ్ బ్రేకర్లు వేయాలని 8 నెలల క్రితం కౌన్సిల్ తీర్మానం చేయడం జరిగింది. నేటికి మోక్షంలేదు గత కొన్ని రోజుల కిందట వీధి దీపాల కోసం వేసిన కరెంటు పోల్స్ కు ఇప్పటివరకు లైట్స్ బిగించడం లేదు, ఊరికి వెళ్లే దారిలో టవేరా వెంచర్ లో వేసిన బటర్ ఫ్లై లైట్లు సిద్ధంగా ఉన్న లైట్లను అమర్చే నాధుడే కరువయ్యారు. యువతకు వృద్ధులకు శారీరక దృక్పథం కోసం ప్రోసిడింగ్ వచ్చిన ఓపెన్ జిమ్ ఇప్పటి వరకు అధికారుల నిర్లక్ష్యంతో పట్టించు కోవడంలేదని కౌన్సిలర్ ఒక ప్రకటనలో వాపోయారు. గ్రామంలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉన్నదని వినతి పత్రంలో కోరనైనది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ బొంది అరుణ గౌడ్, బిఆర్ఎస్ గ్రామ ప్రెసిడెంట్ లంబ రాజు యాదవ్, కానుకుంట సుదర్శన్, రాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి నిర్మూలనలో.. యువత పాత్ర కీలకం

- నేషనల్ యాంటీ కరప్షన్ కమిటీ ఆఫ్ ఇండియా జాతీయ ప్రధాన కార్యదర్శి రోజా షేక్



**ఎమ్మిగనూరు, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణంలోని రాఘవేంద్ర కాలనీలో నేషనల్ యాంటీ కరప్షన్ ఆపరేషన్ కమిటీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు రాజేష్ శుక్లా ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నేషనల్ యాంటీ కరప్షన్ కమిటీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ మాదుగుండు ఈరన్న, వైస్ చైర్మన్ టీ జే ప్రకాష్ రావు ఆధ్వర్యంలో జాతీయ కార్యదర్శి రోజా షేక్ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవినీతి నిర్మూల లో యువత పాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ యాంటీ కరప్షన్ ఆపరేషన్ కమిటీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ మాధుగుండు ఈరన్న, మహారాష్ట్ర వైస్ చైర్మన్ మహబూబ్బాషా, వైస్ చైర్మన్‌లు టి జే ప్రకాష్ రావు, విఠోబా, కర్నూలు జిల్లా సెక్రెటరీ మల్లికార్జున రావు, సుబ్బారెడ్డి, షఫీ ఉల్లా, ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ అధ్యక్షుడికి సన్మానం



**తిరుపతి, అగస్టు 7 (నిఘా న్యూస్):** ఆల్ ఇండియా క్రిస్టియన్ చర్చ్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ 25 దేశాలను పర్యటించి భారతదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా ఆయనని శు భాకాంక్షలు తెలిపి అభినందించారు. బుధవారం ఆల్ ఇండియా క్రిస్టియన్ చర్చెస్ కౌన్సిల్ (ఎ ఐ సి సి సి) జాతీయ అధ్యక్షులు బిషప్ మోహన్ దాస్ ఆధ్వర్యంలో తిరుపతిలోని సదరన్ స్పైస్ హెూటల్ నందు జరిగిన అభినందన కార్యక్రమంలో ఆల్ ఇండియా క్రిస్టియన్ చర్చ్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ ఫ్రాన్స్, జర్మనీ, నెదర్లాండ్, గ్రీస్, స్పెయిన్, ఇటలీ ,స్విట్జర్లాండ్ ఆస్ట్రియా డెన్మార్క్, స్వీడన్, స్విట్జర్లాండ్ వంటి 25 దేశాలను పర్యటించి భారతదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ జరాల్డ్ ఆల్ ఇండియా మైనారిటీ ప్రెసిడెంట్, పాస్టర్ నాథన్ మోసెస్ ఆల్ ఇండియా కోఆర్డినేటర్, బిషప్ టైటస్ సమాధానం డైరెక్టర్ సౌత్ ఇండియ, బిషప్ పాల్ జ్ఞానం ఆల్ ఇండియా చీఫ్ జాయింట్ సెక్రటరీ, బిషప్ మోసెస్ ఆల్ ఇండియా కోఆర్డినేటర్ తదితరులు ప్రవీణ్ ను అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్, ఆల్ ఇండియా క్రిస్టియన్ చర్చెస్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు బిషప్ మోహన్ దాస్ సేవలను గుర్తించి ఆయనకు మైనారిటీస్ బోర్డ్ మెంబర్ గా నియమించడం అభినందనీయమని అన్నారు.

# చేనేత పథకాలను సద్వినియోగం చేసుకోండి

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత అభివృద్ధికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని నేత కార్మికులు ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ తో పాటు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముందుగా అందరికీ జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆమోదంతో రాష్ట్ర చేనేత జౌళి శాఖ నారాయణ పేట జిల్లాకు రెండు చేనేత క్లస్టర్లు మంజూరు చేయడం జరిగిందని అందులో నారాయణపేట క్లస్టర్ అభివృద్ధి పథకం కింద రూ.75.54 లక్షలు(129 మంది), కోటకొండ క్లస్టర్ అభివృద్ధి పథకం కింద రూ. 92.47 లక్షలు(187 మందికి) మంజూరు అయినట్లు ఆమె తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా నేత కార్మికుల కోసం రైతు బీమా మాదిరిగా నేతన్న బీమా అనే పథకాన్ని రెండేళ్ల క్రితం ఇదే రోజున (ఆగస్టు 7న) ప్రకటించడం జరిగిందని, ఏడుగురు చేనేత కార్మికులు చనిపోతే ఈ పథకం కింద ఒక్కొక బాధిత కుటుంబానికి రూ.5 లక్షల ను వారి వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందని కలెక్టర్ చెప్పారు.

# అమ్మవార్లకు చీర సారే సమర్పించిన జ్యోతుల లక్ష్మీదేవి



**గోకవరం, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** గండేపల్లి లోని పలు గ్రామాలలో గ్రామ దేవతలను దర్శించుకున్న జ్యోతుల లక్ష్మీదేవి, ముందుగా గండేపల్లి మండలం మురారి గ్రామం నుండి పలు ఆలయాలను దర్శించుకుని అమ్మ వార్లకు ధూప దీప నైవేద్యాలతో సారే చీర సమర్పించడం జరిగింది. మొదటిరోజు గండేపల్లి మండలంలోని మురారి, గండేపల్లి, మల్లేపల్లి, సుబ్బయ్యమ్మ పేట, కే గోపాలపురం, ఉప్పలపాడు గ్రామాల్లోని అమ్మవార్లను దర్శించుకుని చీర,సారే సమర్పించారు. ఈ సందర్భంగా జ్యోతుల లక్ష్మి దేవి మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూ అత్యధిక మెజార్టీలో విజయం సాధించిన సందర్భంగా గ్రామాలలో దేవతలకు సారే, చీర సమర్పించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలోనూ ఆలయాల కమిటీ సభ్యులు, స్థానిక టిడిపి నాయకులు, జనసేన నాయకులు లక్ష్మీదేవికి ఘనంగా స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పోతుల మోహనరావు పరిమి బాబు అడబాల భాస్కరరావు, బొల్లం రెడ్డి రామకృష్ణ, జాస్తి వసంత్, దోమ్మ శ్రీను, అవసరాల బాలసుబ్రమణ్యం, గద్దె అబ్బన్న, వెంపాటి రాజు ఎలమాటి కాశి, పైల వెంకన్న, చిటికెల కన్నబాబు, సుంకవిల్లి రమేష్, మాగంటి బాబి, వెంపాటి రాంబాబు, ఉండవల్లి గోపి, కంటిపూడి సత్యనారాయణ బొల్లిన వేణు కంటిపూడి బుల్లిదొర, వీరమల్ల సూరిబాబు, తణుకు వీర వెంకట సత్యనారాయణ తోట నాగేంద్ర బొండా శ్రీను బాబు గొల్లవిల్లి అప్పలరాజు గొల్లవిల్లి రాజు కోనేటి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**కాప్రా, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** నిరుపేదలకు ఒక వరం ముఖ్యమంత్రి సహాయ నిధి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ కార్పొరేటర్లతో కలిసి నియోజకవర్గానికి చెందిన 189 మంది లబ్ధిదారులకు 70.5 లక్షల రూపాయల సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అనేక మందికి లబ్ధి చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు. ఆపదలో ఉన్నవారు సీఎంఆర్ ఎఫ్ కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు స్టాండింగ్ కమిటీ మెంబర్, చిలుకా నగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత, ప్రభుదాస్ దేవేందర్ రెడ్డి, చేతన హరీష్, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, గంధం జ్యోత్స్న నాగేశ్వర్ రావు బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, బన్నాల ప్రవీణ్ ముదిరాజు గంధం నాగేశ్వర్ రావు హనుమంత్ రెడ్డి ఆకుల మహేందర్ జితేందర్ రెడ్డి,మహేష్ గౌడ్, బంటి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జాম్ల నాయక్ ను పరామర్శించిన మంత్రి



**కారేపల్లి, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ నాయకులు గాదేపాడు మాజి ఎంపీటీసీ సోని భర్త జామ్ల నాయక్ కు గత రెండు రోజుల క్రితం హార్ట్ స్టంట్ వేయడంతో విషయం తెలుకున్న కాంగ్రెస్ నాయకులు ఇంటికి వెళ్లి పరామర్శించారు. సమచారం ఇవ్వడం తో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఫోన్లో మాట్లాడి ధైర్యం చెప్పారు. త్వరలో వచ్చి కలిస్తా ఆరోగ్యం జాగ్రత్త అని మాట్లాడారు. దయాకర్ రెడ్డి మాట్లాడి ఆరోగ్యం జాగ్రత్త అని ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో నాయకులు ఇమ్మడి తిరుపతి రావుమల్లెల నాగేశ్వరరావు గుగులోతూ శ్రీను ఎండీ యాకూబ్ అలి దేగల ఉపేందర్ బాబు రావు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం-పచ్చదనం ప్రతి ఒక్కరి బాధ్యత

### కౌన్సిలర్ నడికూడ సరిత యాదవ్



**షాద్ నగర్, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం 22వ వార్డులో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక వార్డు కౌన్సిలర్ నడికూడ సరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ మన పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని, తద్వారా సీజన్ వ్యాధులు డెంగ్యూ మలేరియా, అతిసారం వంటి రోగాల బారిన పడకుండా మన కుటుంబాన్ని మనమే రక్షించుకోవాలని ఆమె సూచించారు. అదేవిధంగా చెట్లని నాటి, మన పిల్లలకు, మనకు స్వచ్ఛమైన ఆక్సిజన్‌ను ఆస్వాదించేటువంటి గొప్ప అవకాశం ఉంటుందని, కావున ప్రతి ఒక్కరు చెట్లను నాటి స్వచ్ఛతనంతో- పచ్చదనంతో ఉండేందుకు కృషి చేయాలని కౌన్సిలర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు స్పెషల్ ఆఫీసర్ భాస్కర్, మల్లమ్మ మేడం కాలనీవాసులు యాదగిరి యాదవ్ నరసింహులు యాదవ్, రాములు ముదిరాజ్, బాలస్వామి, వెంకటయ్య, జవాన్ మల్లేష్,మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలు



**కారేపల్లి, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** కారేపల్లి గ్రామ పంచాయతీలో సినిమా సెంటర్ నుండి సంతకు చేరుకునే ప్రధాన రహదారికి ఇరువైపుల వర్షపు నీరు నిల్వ ఉండి సీజనల్ వ్యాధులు ప్రబలే పరిస్థితి ఉందంటూ గ్రామస్తులు తెలిపారు. సీసీ రోడ్డు పూర్తిగా మూసి వేయడంతో వర్షపు నీరు రహదారి గుండా ప్రవహిస్తూ నిల్వ ఉంటూ ద్విచక్ర వాహనదారులకు, పాదరక్షకులకు ఇబ్బందిగా మారింది. మండల అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరారు.

## పాఠశాలను దత్తత తీసుకున్న ఎమ్మెల్యే

### అభినందనలు తెలిపిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్



**పెబ్బేరు, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** వనపర్తి నియోజకవర్గంలోని పెబ్బేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి దత్తత తీసుకుంటున్నట్లు తెలపడంతో వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ హర్ష వ్యక్తం చేశారు. చిన్నప్పటి నుంచి ప్రభుత్వ పాఠశాలలోని చదువుతూ ఇంటర్ కూడా అక్కడ చదువుకున్న పాఠశాలను ఎమ్మెల్యే దత్తత తీసుకోవడంతో ఆయన పెబ్బేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పట్టణ, మండల పూర్వ విద్యార్థుల తరఫున అభినందనలు తెలిపారు.

## ఎనిమిది రోజుల్లోగా పందులు కనపడ కూడదు

### పగిడిమర్రి గ్రామంలో పందుల బెడద పందుల యజమానులకు రెవిన్యూ అధికారుల ఆదేశం



**నారాయణపేట, ఆగస్ట్ 7 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలోని పగిడిమరి గ్రామంలో వందలాది సంఖ్యలు ఊరపందులు గ్రామ ప్రజలకు ఇబ్బంది కలిగించడం వలన గ్రామ ప్రజలు మండల అధికారి కొండన్న దృష్టికి తీసుకువెళ్లగా కొండన్న పందుల యజమాని చంద్రప్పకు గ్రామపంచాయతీ కార్యాలయానికి పిలిపించి 8 రోజుల లోపు గ్రామంలో నుంచి పందులను తీసుకువెళ్లాలని నోటీసు ఇవ్వడం జరిగింది సూపర్డెంట్ కొండన్నతో పాటు గ్రామపంచాయతీ కార్యదర్శి ఆసిఫా ఈజీఎస్ సిబ్బంది ఎండి ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా స్వచ్ఛదనం పచ్చదనం

### ఎంపిడిఓ సోలేమాన్ రాజ్



**లోకేశ్వరం, ఆగష్టు 7 (నిఘా న్యూస్):** మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని,ఎంపిడిఓ సోలేమాన్ రాజ్ సూచించారు. గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నీరు నిల్వ ఉంటే దోమలు వృద్ధి చెంది రోగాలు వస్తాయన్నారు. తడి,పొడి చెత్తను వేరు చేసి పంచాయతీ సిబ్బంది వచ్చినప్పుడు అందజేయాలన్నారు. రోడ్లపై నీరు ఎప్పటికప్పుడు తొలగించాలని పంచాయతీ కార్మికులకు సూచించారు. అంతరం అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వినయ్ సాయి పారిశుధ్య కార్మికులు, తదితరులు ఉన్నారు.

## నల్లకుంటలో స్వచ్ఛదనం-పచ్చదనం



**నల్లకుంట, ఆగస్ట్ 7 (నిఘా న్యూస్):** నల్లకుంట డివిజన్ లో బుధవారం మూడవరోజు నిర్వహించిన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ వై.అమృత పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజన్ లోని ఓయూ క్యాంపస్, విజ్ఞాన్ పురి కాలనీ, టీచర్స్ కాలనీ, నరసింహ బస్తి, శివానందనగర్, మయూరి కాలనీ, ఫీవర్ హాస్పిటల్ చౌరస్తా నిర్వహించిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో కార్పొరేటర్ పాల్గొని జిహెచ్ఎంసి సిబ్బందితో కలిసి శ్రమదానం చేసి మట్టి కుప్పలను తరలించారు. పరిసరాలను శుభ్రం చేసి స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నోడల్ ఆఫీసర్ రవీందర్, ఏఈ దివ్య, డబ్ల్యూఐ నరేందర్, సిఓ. చండీ కేశవరం ఎస్ఎఫ్ ఏ బాబురావు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు... వసతి గృహానికి 51వేల విరాళం



**తానూర్, ఆగష్టు 7 (నిఘా న్యూస్):** మండలంలోని బోసి గ్రామానికి చెందిన వ్యక్తి విరాళం బాసర మండల కేంద్రంలోని సరస్వతి అమ్మవారి ఆలయ సమీపంలో చేపడుతున్న మున్నూరు కాపు వసతిగృహం కొరకు విరాళాలు సేకరిస్తున్నారు.బుధవారం తానూర్ మండలంలోని బోసి గ్రామానికి చెందిన కనకాపూర్ రాజేశ్వర్ రూ.51వేల చెక్కును విరాళంగా ముధోల్ నియోజకవర్గ అధ్యక్షుడు రోళ్ళ రమేష్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మున్నూరు కాపు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కేకే మహేందర్ రెడ్డిని విమర్శిస్తే సహించేది లేదు



### కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు

**ముస్తాబాద్, ఆగస్ట్ 7 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఏఎంఆర్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కేకే మహేందర్ రెడ్డి గురించి బిఆర్ఎస్ నాయకులు తప్పుగా మాట్లాడితే సహించేది లేదని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య నీ రాజకీయ ప్రస్థానం ఎక్కడ మొదలైందో ఒకసారి గుర్తు చేసుకోవాలంటూ ధ్వజమెత్తారు. కేకే మహేందర్ రెడ్డి చేయూత నివ్వకపోతే నీకు రాజకీయ భవిష్యత్ ఎక్కడిదంటూ కేకేపై అవాకులు చెవాకులు చేస్తావా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మాల, మాదిగలను చులకన చేసిన అహంకారపు మాటలు, బీసి బిడ్డవై ఉండి బీసీలకు చేసిందేమీ లేదని అందుజే నీ పతనం మొదలైందన్నారు. గూడూరి ప్రవీణ్ టెక్స్ టైల్ కార్పొరేషన్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాతనే చేనేత రంగం కుదేలు అయ్యిందన్నారు. చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటే అండగా ఉండి ఆదుకోలేని ప్రవీణ్ కేకేను విమర్శిస్తావా అంటూ చురకలు అంటించారు. బేషరతుగా కేకే మహేందర్ రెడ్డికి క్షమాపణలు చెప్పాల్సిందేనని బిఆర్ఎస్ నేతలను డిమాండ్ చేశారు. ఓడిపోయిన కూడా నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడిన వ్యక్తి కేకే అని గుర్తు చేశారు. నియోజకవర్గంలోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఎమ్మెల్యే కేటీఆర్ కు హితవు పలికారు. అనంతరం మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కేటీఆర్ మంత్రిగా ఉన్నప్పుడు హామీ ఇచ్చిన 30 పడకల ఆసుపత్రి, డిగ్రీ కాలేజ్, మినీ స్టేడియం ఎందుకు మంజూరు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని వెల్లడించారు. మరోసారి కేకే మహేందర్ రెడ్డిపై అనవసర ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పొన్నం రాజిరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ సభ్యులు,వివిధ గ్రామాల అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యుఐ వివిధ అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం - పచ్చదనం ప్రతి ఒక్కరి బాధ్యత

### అంబర్ పేట సర్కిల్ డిసి మారుతి దివాకర్



**అంబర్ పేట, ఆగస్ట్ 7 (నిఘా న్యూస్):** స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్ డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మారుతి దివాకర్ విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛదనం-పచ్చదనం మూడవరోజు కార్యక్రమంలో భాగంగా బుధవారం అంబర్ పేట్ డివిజన్ లోని రఘునాథ్ నగర్ లో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మారుతి దివాకర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమలత పాల్గొని బస్తి ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బస్తీలో జనవాసాల నడుమ ఉన్న జివిపి పాయింట్ ను తొలగించి అక్కడ అందమైన ముగ్గులు వేసి మొక్కలను నాటారు. అనంతరం డీసీ మాట్లాడుతూ ప్రజలు తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, రోడ్లపై, బహిరంగ ప్రాంతాల్లో చెత్తను వేయరాదని సూచించారు. రోడ్లపై చెత్త వేయడం కారణంగా దుర్వాసనతో దోమలు వృద్ధి చెంది రోగాలు ప్రభలుతాయని పేర్కొన్నారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమలత మాట్లాడుతూ రోడ్లు బహిరంగ ప్రాంతాల్లో చెత్త వేస్తే జరిమానా విధిస్తామని, చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంచలవారిగా అంబర్ పేట సర్కిల్ పరిధిలోని జీవిపి పాయింట్లను తొలగిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ షేక్ లాల్ సాబ్, జిహెచ్ఎంసి ఎస్ఎఫ్ఏలు ఎండి పాషా, కే.భాస్కర్ రావు, ఆర్. అరుణ్ కుమార్, కే.విజయ్ కుమార్,కరుణాకర్, రాంకీ డబ్ల్యూఎఫ్ఏ రేణుక,యుబిడి లక్ష్మణరావు, ఎంటమాలజీ సూపర్వైజర్ రాఘవేంద్ర, రమేష్, స్వామి, అశోక్, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# మహిళలపై లైంగిక దాడులకు వ్యతిరేకంగా పోరాటం

### పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు బి.ఈశ్వరమ్మ



**శ్రీకాకుళం, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** ఆడపిల్ల అయితే సరి అది పసిపిల్ల పండు ముసలద అన్న తేడా లేకుండా ఈ మధ్యకాలంలో లైంగిక దాడులు, హత్యలు, అత్యాచారాలు నిత్య కృత్య మయ్యాయని ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) జిల్లా అధ్యక్షురాలు ఈశ్వరమ్మ అన్నారు. బుధవారం పలాస మండలం చిన్ననీలావతి గ్రామంలో పిఓడబ్ల్యూ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాట్లాడుతూ ఏ క్షణం ఏం జరుగుతుందో అన్న అభద్రతభావంతో మహిళలు, వారు తల్లిదండ్రులు నిత్యం ఆందోళన గురవుతున్నారు. వికసించాల్సిన పిల్లల మెదలపై విష సంస్కృతిని నింపిందెవరు. ఇది ముమ్మాటికీ పాలకవర్గాలు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. పితృస్వామ్య, భూస్వామ్య, సామ్రాజ్యవాద విష సంస్కృతిని, పురుషుల మెదడులోకి నింపేది వీరే కదా? విద్యార్థులు యువకులను ప్రశ్నించే తత్వాన్ని కోల్పోయే విధంగా కట్టు బానిసలుగా మార్చుతున్నారు. అశ్లీల వెబ్సైట్లు, హింస ప్రవృత్తి కలిగిన సినిమాలు సమాజంలో యదేచ్చగా నడుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాటి నియంత్రణకు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. కాలేజీలో, హాస్టల్లో పని స్థలాల్లో స్త్రీలు అభద్రతగా జీవిస్తున్నారు. పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా ఉద్యమం వస్తే నిర్భయ చట్టాన్ని తెచ్చారు. రాష్ట్రంలో దిశా సంఘటనతో దిశా చట్టం తెచ్చారు. ఈ చట్టాలు ఏవి నేరాలను, నేరస్తులను అదుపు చేయలేకపోతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో మరీ దారుణంగా వరుస సంఘటన ఈ మధ్యకాలంలో జరిగాయి. ఆదివాసీలు దళితులు బలహీన వర్గాల మహిళలే ఎక్కువ అన్యాయానికి గురవుతున్నారు. సామ్రాజ్య విష సంస్కృతికి వ్యతిరేకంగా పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు. ఆమెతోపాటు గుండమ్మ,సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

# బొడ్రాయిని మరోచోట ప్రతిష్టించేందుకు ఏర్పాట్లు



**అంబర్ పేట, ఆగస్ట్ 7 (నిఘా న్యూస్):** అంబర్ పేట గ్రామ నడిబొడ్డున ఉన్న పోత లింగన్న దేవాలయాన్ని(బొడ్రాయిని) పక్కనే మరోచోట నిర్మించేందుకు దేవస్థాన సేవా సమితి చర్యలు తీసుకుంటుంది. గత బోనాల జాతర సందర్భంగా భవిష్యవాణిలో అమ్మవారు చెప్పినట్లుగా గాంధీ బొమ్మ వద్ద ఉన్న బొడ్రాయిని మరో చోట ప్రతిష్టించేందుకు కమిటీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ మేరకు బుధవారం అంబర్ పేట దేవస్థాన సేవా సమితి ప్రతినిధులు బైండ్ల పూజారి నగేష్ తో కలిసి బొడ్రాయిని సందర్శించి ఏర్పాట్లపై చర్చించారు. బైండ్ల పూజారి సూచన మేరకు మరోచోట బొడ్రాయిని ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా దేవస్థాన సేవాసమితి చైర్మన్ పంజాల జ్ఞానేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ అంబర్ పేట ఫ్లైఓవర్ నిర్మాణం కారణంగా బొడ్రాయి రోడ్డు మధ్యలోకి రావడం జరిగిందన్నారు. బొడ్రాయి ఉన్న ప్రాంతం బహిరంగంగా ఉండాలని, బొడ్రాయి పైన సూర్యకిరణాలు, వర్షం పడాలి కాబట్టి మరోచోట ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సేవాసమితి వైస్ చైర్మన్ గడ్డం లక్ష్మణ్ గౌడ్, అధ్యక్షుడు వై.శంకర్ గౌడ్, బొడ్రాయి పునర్ నిర్మాణ కమిటీ కన్వీనర్ చింతల శ్రీనివాస్ ముదిరాజ్, ఫైనాన్స్ కమిటీ కన్వీనర్ పంజాల గిరిధర్ గౌడ్, ప్రతినిధులు పంజాల మహేందర్ గౌడ్, మోర భోజరాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పసిపిల్లలకు తల్లిపాలు అమృతంతో సమానం

### మాజీ ఎంపీపీ జుత్తుక సూర్య కుమారి



**కాకినాడ/పెదపూడి, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** కాకినాడ జిల్లా పెదపూడి మండలం పుట్టకొండగరవు వల్లులావణ్య 107వ అంగన్వాడి కేంద్రంలో సూపర్వైజర్ శ్రీపద్మ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ జుత్తుక సూర్య కుమారి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు గంటలోపే ముర్రుపాలు తాగిస్తే బిడ్డ కు వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా జీవిస్తాడని తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమన్నారు. వారోత్సవాలపై తల్లులకు అవగాహన కల్పించారు. అనంతరం సూపర్వైజర్ శ్రీపద్మ మాట్లాడుతూ బిడ్డకు ముఖ్యంగా తల్లిపాలు ఇవ్వాలి అని స్పష్టం చేశారు. అందువల్ల బిడ్డకు కావాల్సిన అన్ని పోషకాలూ-విటమిన్స్, మినరల్స్, ప్రోటీన్స్ లభిస్తాయి. పసిపిల్లలకు అవి ఎంతో శ్రేష్టమైనవి. తల్లి పాలు తాగితే పిల్లలు ఎంత బరువు ఉండాలో అంతే ఉంటారు. అధిక బరువు, అసలు బరువు లేకపోవడం వంటి సమస్యలు ఎక్కువగా రావు అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దెయ్యాల నారాయణరావు,గుండు సత్యవతి, మట్ట రాజు, మిరియాల శ్రీను,కేత శ్రీను,కొమ్మన బాలు, కేత సత్యనారాయణ, గుబ్బల బ్రహ్మం, తోట విజయరావు, కడిమి మహాలక్ష్మి, కడిమి కృష్ణయ్య, గుండు శివ, గర్భిణీ స్త్రీలు పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## తల్లీ పాలే బిడ్డకు అమృతం



**కంగ్టి, ఆగష్టు 7 (నిఘా న్యూస్):** తల్లీ పాలు బిడ్డకు అమృతం లాంటిదని అంగన్ వాడీ సూపర్ వైజర్ సుజాత పేర్కొన్నారు. తల్లీ పాల వారోత్సవంలో భాగంగా తడ్కల్ క్లస్టర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రతి తల్లీ బిడ్డ పుట్టిన వెంటనే పాలు తాగించాలని సుజాత సూచించారు. పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడని అన్నారు.గ్రామాలల్లో అంగన్ వాడీ టీచర్లు కూడా గడపగడపకు తిరిగి అవగాహనా కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో చాప్టా(కే)అంగన్ వాడీ టీచర్ లింగమ్మ స్వరూప ఇతరులు పాల్గొన్నారు.

## హిందూ యువసేన అధ్యక్షులుగా వెంకటేష్



**కోరుట్ల, ఆగష్టు 7 (నిఘా న్యూస్):** జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం లోని సిరికొండ గ్రామంలో హిందూ యువసేన అధ్యక్షులుగా ముంజా వెంకటేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంవత్సరం నుంచి కోడిపెల్లి అనిల్ రెడ్డి అధ్యక్షుడిగా నిర్వహించారు. కానీ హిందూ సేన యూత్ ఎన్నికలలో భాగంగా జరిగిన ఎన్నికలలో యూత్ అధ్యక్షులుగా ముంజ వెంకటేష్ గౌడ్ ను. సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కోడిపల్లి శేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా సాదుల మధు, తోట శివ, కార్యదర్శిగా కోడిపెల్లి అనిల్ రెడ్డి ని సభ్యులు అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## లింగ నిర్ధారణ చేయడం నేరం

### నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

### లిఆర్డిఓ ఆనంద్ కుమార్



**కోరుట్ల, ఆగష్టు 7 (నిఘా న్యూస్):** లింగ నిర్ధారణ చేయడం నేరమని నిబంధనలకు విరుద్ధంగా ఎవరు ప్రవర్తించిన చర్యలు తప్పవని కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం కోరుట్ల పట్టణం లోని పలు ప్రైవేట్ ఆస్పత్రులను కోరుట్ల ఆర్డిఓ ఆనంద కుమార్ గ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జైపాల్ రెడ్డి తనిఖీ చేశారు. పిసిపి ఎన్డిటి 94 ఆక్ట్ ప్రకారం సిటిజన్ చాప్టర్ అమలవుతుందా, ఫార్మ్ ఎఫ్ సబ్మిట్ చేస్తున్నారా అని అడిగి వివరాలు తెలుసుకున్నారు. గర్భస్థ పిండం,లింగ నిర్ధారణ చేయడం నేరమని అట్టి వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాము ఆఫీసర్ డాక్టర్ జైపాలరెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్స్ కే భూమేశ్వర్,తరాల శంకర్,హెల్త్ సూపర్వైజర్స్ ఇండివర శ్యామ్,శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకే స్వచ్ఛదనం-పచ్చదనం



**కంగ్టి, ఆగష్టు 7 (నిఘా న్యూస్):** మానవ మనుగడకు పర్యావరణమే కీలకమని పర్యావరణాన్ని కాపాడుకోవడానికే స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పిఏసిఎస్ డైరక్టర్ కుపెదర్ రెడ్డి ఎంపీడీఓ సత్యయ ఎంపీఓ సుభాష్ అన్నారు. కంగ్టి మండలంలోని దేగుల్ వాడి గ్రామ పంచాయతీలలో "స్వచ్ఛదనం - పచ్చదనం" కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామ పంచాయతీలలో గ్రామసభ నిర్వహించి, గ్రామాలలో స్వచ్ఛదనం పచ్చదనంపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని మన ఇంటి పరిసరాలలో మొక్కలను నాటాలని కోరారు. ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని నివారించాలని సూచించారు. వన మహెూత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామస్థులు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రిన్సిపాల్ రేఖరాణి బసి రెడ్డి యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు మరమ్మతులు చేయించిన ఎస్సై

### ఎస్సై సక్రియ నాయక్ కు ప్రజల కృతజ్ఞతలు



**లోకేశ్వరం, ఆగష్టు 7 (నిఘా న్యూస్):** మండలంలోని కిష్టాపూర్, నుండి మన్మద్, రాయపూర్ కాండ్లీ, నుండి పూస్పూర్, కాండ్లీ నుండి అర్లి గోడిసెర,వరకు మధ్యలో గుంతలమయంగా మారిన రోడ్డుకు ఎస్సై సక్రియ నాయక్, మరమ్మతులు చేయించారు. మండల కేంద్రం నుండి పలు గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారిపై గుంతలు ఏర్పడడంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. దీంతో బుధవారం సాయంత్రం జెసిబి సాయంతో రోడ్డుకి ఇరువైపులా ప్రమాదకరంగా మారిన ముళ్ళ పొదలను స్ఐ సక్రియ నాయక్,పోలీసులు పలు ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలను పూడ్చి వేయించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ దిగంబర్,పోలీసు సిబ్బంది, రామారావు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అజాంపూరలో ఎమ్మెల్యే పర్యటన



**అజంపుర, ఆగస్ట్ 7 (నిఘా న్యూస్):** అజాంపుర డివిజన్ పరిధిలో మలక్ పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, స్థానిక కార్పొరేటర్ మొహియుద్దిన్ అబ్రహం తో కలిసి పర్యటించారు. డివిజన్ పరిధిలోని మూసినది పరిహార ప్రాంతాలలో ప్రజలతో మాట్లాడారు. వర్షాకాలంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. దోమలు వృద్ధి చెందే అవకాశం ఉందని, తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త పాటించాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకోవాలని తెలిపారు.

## సమిష్టి కృషితోనే దోమల నివారణ సాధ్యం

### ఉప్పల్ కార్పొరేటర్ రజితా రెడ్డి



**ఉప్పల్, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** దోమల నివారణకు అందరూ బాధ్యతగా భావించాలని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత రెడ్డి పేర్కొన్నారు. ఇంట్లోను, ఇంటి ఆవరణంతో పాటు కాలనీలలో ఎక్కడ కూడా నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని సూచించారు.నీటి నిల్వలనే దోమలు ఆవాసాలుగా చేసుకొని జనాలకు నష్టాన్ని కలిగిస్తున్నాయన్నారు.దోమ కాటుతో మలేరియా, చికెన్ గున్యా, డెంగీ, తదితర రోగాలు వస్తాయన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా ఉండాలంటే నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని పిలుపు ఇచ్చారు. ఉప్పల్ శాంతినగర్ లో లో బుధవారం జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో దోమల నివారణపై జరిగిన ర్యాలీ, అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ రజితా రెడ్డిమాట్లాడారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఎంటామాలజిస్ట్ నరేష్ రెడ్డి, సి ఓస్‌లు, ఆర్ పి లుసిబ్బంది పాల్గొన్నారు.

## ఏకీన్పూర్ లో రోడ్లు, డ్రైనేజీని బాగు చేయండి

### కోరుట్ల మున్సిపల్ బిజెపి అధ్యక్షులు బింగి వెంకటేష్



**కోరుట్ల, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** కోరుట్ల మున్సిపల్ లోని ఏకీన్పూర్ లో బురద మయమైన రోడ్లు బాగు చెయ్యాలని, డ్రైనేజ్ లు ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ బాధిత ఏకీన్ పూర్ వార్డు ప్రజల ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని పారిశుద్ధ్యము లోపించి దోమలతో రోగాలకు ప్రజలు గురయ్యే సమస్యలు అధిక మవుతాయని ప్రజల బాగుకోసం వెంటనే ఈ పనులు పూర్తి చేయాలని కమీషనర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సుదవేణి మహేష్,పట్టణ ఉపాధ్యక్షులు బిజెపి కోరుట్ల పట్టణ ఎర్ర రాజేందర్,చిట్యాల శంకర్,కచ్చు రమేష్,మారంపల్లి మహేందర్ ,ఆరెల్లి రాములు,ఎర్ర వరిత,మారంపల్లి గంగ నరుసు,ఎర్ర మనోహర్,ఏకీన్ పూర్ గ్రామస్తులు బీజేపీ నాయకులు పాల్గున్నారు.

## కన్నేటి వెంకన్నకు మంత్రి నివాళులు



**ఖమ్మం, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పాలేరు నియోజకవర్గ బీ బ్లాక్ మాజీ అధ్యక్షులు, మంగళగూడెం మాజీ సర్పంచ్ కన్నేటి వెంకన్న (60) బుధవారం మృతి చెందారు. ఈ సందర్భంగా తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళు లు అర్పించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడిగా ఆయన అందించిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు.

రేపు జిల్లా వ్యాప్తంగా..

# కార్పొరేట్స్ క్విట్ ఇండియా నిరసనలు

### వామపక్ష కార్మిక రైతు సంఘాల నాయకుల పిలుపు




**కడప, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** అంబానీ, అదానీ లాంటి కార్పొరేట్ కంపెనీల నుండి రైతుల వ్యవసాయాన్ని కాపాడాలని కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేయాలని ఈనెల 9న క్విట్ ఇండియా డే సందర్భంగా కడప జిల్లా వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు వామపక్ష కార్మిక రైతు సంఘాల జిల్లా కార్యదర్శులు నాగ సుబ్బారెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనురు శ్రీనివాసులు రెడ్డి, దస్తగిరి రెడ్డి తెలిపారు. బుధవారం ఎఐటియుసి జిల్లా కార్యాలయంలో సంయుక్త సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1942 ఆగస్టు 9న ఆనాటి బ్రిటిష్ సామ్రాజ్యవాదులు దేశం విడిచి వెళ్లి పోవాలంటే క్విట్ ఇండియా ఉద్యమం జరిగిందన్నారు. ఆ స్ఫూర్తితో రైతుల వ్యవసాయాన్ని, కార్మిక హక్కులను కాలరాస్తున్న కార్పోరేట్ కంపెనీలు దేశ సంపదను లూటీ చేస్తున్న బడా కార్పొరేట్ కంపెనీలు దేశం విడిచి వెళ్లిపోవాలంటూ కార్పొరేట్స్ క్విట్ ఇండియా నినాదంతో దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు పిలుపునిచ్చిందని వారు తెలిపారు. కేంద్ర మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పొరేటీకరించే విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు. దేశంలో విత్తన వ్యాపారం అంతా మోన్ శాంటో, కార్గిల్ లాంటి బహుళ జాతి కంపెనీ చేతుల్లో ఉందని రైతులను రక్షించే విత్తన చట్టం లేదన్నారు. పంటల బీమా పథకాన్ని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టారని వసూలు చేసిన ప్రీమియంలో 80 శాతం లాభాలు పేరుతో కంపెనీలు దోచేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ కంపెనీలపై విధించే పన్నును 30 శాతం నుండి 20 శాతం తగ్గించారని, రైతుల వ్యవసాయ పరికరాలపై 18 శాతం జీఎస్టీ వసూలు చేస్తున్నారని చెప్పారు. ఢిల్లీ రైతాంగ ఉద్యమం సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయకుండాన్ని మోసగించడం దారుణమన్నారు. మద్దతు ధరల గ్యారెంటీ చట్టం తీసుకురావాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగానికి భారీగా నిధుల కోత పెట్టడం దారుణమన్నారు. ఆహార సబ్సిడీ, ఎరువుల సబ్సిడీ, ఉపాధి హామీ నిధులు కోత పెట్టి బడా పారిశ్రామిక వేత్తలకు, కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్ల రూపాయలు పన్ను రాయితీలు ఇవ్వడం ఇదేనా వికసిత్ భారత్ అని ప్రశ్నించారు. ఇది వికసిత్ భారత్ కాదని అన్నదాతల ఆత్మహత్యలు, అప్పుల భారతదేశం అని ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చి, విభజన చట్టంలోని హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సామాన్య, మధ్యతరగతి ప్రజలపై పన్నులు భారం తగ్గించి ప్రభుత్వ ఆదాయం కోసం కార్పొరేట్ కంపెనీలపై పన్నుల భారం పెంచాలని కోరారు. ఈనెల 9న జరిగే నిరసన ప్రదర్శన కార్యక్రమాలను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కార్మిక సంఘం జిల్లా నాయకులు బాదుల్లా చంద్రారెడ్డి మద్దిలేటి లింగన్న రైతు సంఘం జిల్లా నాయకులు గోపాలకృష్ణయ్య బాలచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి మంత్రి హామీ

### మంత్రి సీతక్కకు వినతి పత్రం

### అందజేసిన ములుగు జిల్లా సభ్యులు



**ములుగు, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** జర్నలిస్టుల సమస్యలపై ములుగు జిల్లా ప్రెస్ క్లబ్ అండ్ వెల్ఫేర్ సొసైటీ కి చెందిన జర్నలిస్టులు మంత్రి సీతక్కకు విలేకరుల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం సొసైటీ ప్రధాన కార్యదర్శి ఎనగందుల కొమురయ్య మాట్లాడుతూ జిల్లాలోని విలేకరులు గత 15 సంవత్సరాలుగా ఇళ్లు,ఇళ్ల స్థలాల కోసం వేచి చూస్తున్నారని, గత రెండు సంవత్సరాల క్రితం సుప్రీంకోర్టు జర్నలిస్టులకు సానుకూలంగా తీర్పు ఇచ్చినప్పటికీ గత ప్రభుత్వం ఇంటి స్థలాలను ఇవ్వక పోవడంతో నిరాశ చెందామన్నారు. డిసెంబర్ లో నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జర్నలిస్టులలో మళ్ళీ ఆశలు చిగురించాయని, ములుగు జిల్లా,మండల కేంద్రాలలో పనిచేస్తున్న పాత్రికేయులకు ఇల్లు,ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు, అక్రెడిటేషన్లతో సంబంధం లేకుండా జే.హెచ్.ఎస్ పథకం కింద అర్హులైన జర్నలిస్టులకు హెల్త్ కార్డులు జారీ చేసి ప్రభుత్వ, ప్రైవేటు, కార్పోరేట్, మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులన్నింటిలోనూ క్యాష్ లెస్ వైద్య సేవలు అందించేలా కృషి చేయాలని కరారు. మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ పథకాలలో వివిధ కులాలకు చెందిన విలేకరులకు సంబంధిత కార్పొరేషన్ల ద్వారా పథకాలను వర్తింప చేసేలా చూడాలన్నారు. జనవరి నెలలో జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ సమీపంలో ప్రెస్ క్లబ్ కోసం భూమి పూజ చేసిన స్థలంలో భవనాన్ని వెంటనే నిర్మించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. గతంలో అక్రిడేషన్ల కోసం దరఖాస్తు చేసుకున్న జర్నలిస్టులకు ఇప్పటి వరకు అక్రిడేషన్లు మంజూరు చేయలేదని, అర్హులైన వర్కింగ్ జర్నలిస్టు కు తక్షణమే అక్రిడేషన్లను అందించేలా జిల్లా కలెక్టర్, డిపిఆర్ఓ లకు ఆదేశాలు ఇవ్వాలని, ములుగు జిల్లా ప్రెస్ క్లబ్ అండ్ వెల్ఫేర్ సొసైటీ తరపున మంత్రికి వినతిని అందజేశామని తెలిపారు. ఈ విషయంపై మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తామని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు ఉపాధ్యక్షుడు చుంచు రమేష్, జాయింట్ సెక్రటరీ ఆలుగొండ రమేష్, కోశాధికారి సంఘ రంజిత్, కమిటీ మెంబర్లు ఆవుల వెంకన్న, చల్లగురుగుల రాజు తదితరులు పాల్గొన్నారు.



గోల్నాక డివిజన్ లో ని సంజయ్ గాంధీ నగర్ నింబోలి అడ్డా దుర్గా సింగ్ లైన్, ఎస్సీ హాస్టల్ లైన్, సుందర్ నగర్ తదితర ప్రాంతాల్లో బుధవారం మూడవ రోజు నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్ జిహెచ్ఎంసి అధికారులు సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛదనం -పచ్చదనం కార్పొరేటర్ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమలత,ఎస్ ఎస్ తిరుపతి నాయక్, జిహెచ్ఎంసి వర్కి ఇన్స్పెక్టర్ మనోహర్, మలేరియా ఏఈ అంబిక, ఆర్ పిలు సుమతి, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

*-గోల్నాక, ఆగస్ట్ 7 (నిఘా న్యూస్):*

## చేనేత రంగంలో సిక్కోలు బ్రాండ్ ను నిలబెట్టాలి

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**శ్రీకాకుళం, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** దేశంలో వ్యవసాయ రంగం తర్వాత అతిపెద్దది చేనేత రంగం అని, అటువంటి రంగాన్ని మరింత అభివృద్ధి చేయాల్సి ఉందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అభిప్రాయపడ్డారు. చేనేత, జౌళి శాఖ సిక్కోలు వీవర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ ఆధ్వర్యంలో 10వ జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమం బుధవారం స్థానిక బాపూజీ కళామందిర్లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా మునిసిపల్ కార్యాలయ ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి బాపూజీ కళామందిర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అలాగే బాపూజీ కళామందిర్ ఆవరణలో చేనేత ఉత్పత్తుల ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తొలుత గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేతన్నలను ఆదుకునేందుకు ప్రభుత్వం పలు పథకములను అమలు చేసిందని, ఈ పథకాల ద్వారా చేనేత కళాకారులకు మేలు జరిగిందని భావిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. అలాగే మార్కెట్లో డిమాండ్ ఉంటే రానున్న భవితరాలు చేనేత వస్త్రాలు వాడేందుకు ముందుకు వస్తారన్నారు. అందరం చేనేత వస్త్రాలు వినియోగించి చేనేతని ప్రోత్సహించాలాన్నారు. మానవ మనుగడలో చేనేత ఉత్పత్తులపై ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు. గతంలో పొందూరు ఖాదీకి అవార్డు దక్కిందని, అమెజాన్ ఫ్లిప్కార్ట్ లాగా ఒక యాప్ వచ్చిందని డిజిటల్ ట్రాన్సాక్షన్ ఉత్పత్తిదారు నుంచి నేరుగా కస్టమర్ కి నగదు జమ చేసుకోవచ్చున్నారు. శ్రీకాకుళం జిల్లాలో చేనేత ఉత్పత్తులు జిల్లాలోనే కాకుండా వివిధ ప్రాంతాలలో కూడా ఎగ్జిబిషన్స్ కండక్ట్ చేయాలన్నారు. చేనేత కార్మికులకు కేంద్ర ప్రభుత్వం తరపున ముద్ర లోన్ అందజేయడం జరుగుతుందని అందులో భాగంగా 100 రోజుల యాక్షన్ ప్లాన్ తయారు చేయడం జరిగిందని అందులో 70 మందికి అందజేయడం జరుగుతుందన్నారు. ఈ చేనేత ఉత్పత్తులపై అవగాహన అవసరమన్నారు. పొందూరు పర్యటిస్తానని చేనేత కార్మికులకు ప్రభుత్వం తరపున ఎటువంటి సహాయం కావాలన్నా చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డి డి ఎం రమేష్ క్రిష్ణ, ఆర్ట్ స్వచ్ఛంద సంస్థ కన్వీనర్ సన్యాసిరావు, ఆప్కో ఐ.ఓ. లక్ష్మీ నారాయణ, డిఓ శ్రీనివాస రావు, ఏ.డి.ఓలు రమేష్, చేనేత రంగ ప్రతినిధులు, సంఘ ప్రతినిధులు చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో వ్యాసరచన పోటీలు

### చేనేత సంఘం ఆధ్వర్యంలో నిర్వహణ



**ముస్తాబాద్, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర బాలికల పాఠశాలలలో వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎస్సై గణేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బాగా చదువుకుని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. విద్యతో పాటు మానసికంగా శారీరకంగా నైపుణ్యం పెంపొందించుటకు వ్యాసరచన పోటీలు,క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని అందుకే క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు.అనంతరం చేనేత సంఘం సభ్యులు బిట్ల దేవనందం,తడుక కిషన్,అక్కల భూమయ్య తెచ్చిన బహుమతులను ప్రధానోపాధ్యాయులు రవీందర్,ఎస్సై గణేష్ చేతుల మీదుగా పోటీలో గెలుపొందిన విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో శంకరయ్య, శ్రీనివాస్, రాజశేఖర్ రాజేంద్ర ప్రసాద్ రాజ్ మహమద్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవం



**పామర్రు, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** మొవ్వ మండలంలోని పలు గ్రామాల్లో తల్లిపాల వారోత్సవాలు అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పెదపూడి అంగన్వాడి కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన వారోత్సవాల్లో భాగంగా అమ్మ పాలు అమృతం అని బిడ్డ పుట్టిన అరగంటలోపు మురిపాలు తాగించాలని ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్ కళ్యాణి తెలిపారు. ఈ సందర్భంగా గర్భవతులకు, బాలింతలకు, టిఎంఆర్ పిల్లలు తల్లులకు పలు సూచనలు ఇచ్చారు. తల్లిపాలతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, తల్లిపాలు తాగిన పిల్లల్లో తెలివితేటలు పెరుగుతాయని, మన పూర్వీకులు చెప్పిన విధంగా తల్లిపాలు ఎంతో శ్రేష్టమని ఆమె పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రం నుంచి లభించే బాల సంజీవని కిట్లు, పాలు, బియ్యం, పప్పు, నూనెలు ఏ విధంగా ఉపయోగించాలో వివరంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు ఎన్.భవాని, సి.హెచ్. గంగాభవాని, బాలింతలు, గర్భవతులు, ఇతర పిల్లల తల్లులు మరియు అంగన్వాడి టీచర్ ఎం. జ్యోతి పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

### ఇన్స్ పెక్టర్ విద్యాసాగర్



**సిద్దిపేట, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, సిద్దిపేట జిల్లా మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్ పెక్టర్ విద్యాసాగర్ అన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా పరిధిలోని వెల్కటూర్ గ్రామాని తమ సిబ్బందితో సందర్శించి సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్ పెక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు సిద్దిపేట పట్టణ పరిసర ప్రాంతాల్లోని గ్రామాల్లో విస్తృతంగా విజృంభిస్తుందని దాన్ని అరికట్టేందుకు ప్రజలు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని అన్నారు. గ్రామంలో యువకులు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలను వాడుతున్నట్లు అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించినట్లయితే వారిని పిలిచి కౌన్స్ స్లింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ఇంట్లో తమ పిల్లలు ప్రవర్తిస్తున్న తీరు గమనించి, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల బారిన పడకుండా తల్లిదండ్రులు ప్రథమ స్థాయిలోనే జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రులపైనే ఉంటుందన విషయాన్ని మర్చిపోవద్దని అన్నారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆరా తీస్తూ, ప్రజల రక్షణ సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి గ్రామంలో సీసీ కెమెరాలు చాలా ముఖ్యమని, అవి ఇరవై నాలుగు గంటలు పనిచేస్తాయని, సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ ప్రజలు పెద్దలు వ్యాపారస్తులు ప్రజా ప్రతినిధులు సహకరించాలని సూచించారు. గ్రామ ప్రధాన కూడలిలో, ఎగ్జిట్ ఎంట్రీ పాయింట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ముఖ్యమని తెలిపారు. గతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రకృతి వైపరీత్యాల వల్ల పనిచేయడం లేదని, నూతనంగా మళ్లి ఏర్పాటు చేయాలని కోరినారు. గ్రామంలో ఉన్న యువకులు ఏం చేస్తున్నారు. అనేది తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు. ప్రభుత్వం నిషేధించిన గుడుంబా నాటు సారాయి తయారు చేయవద్దని సూచించారు. రాబోవు గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని గ్రామంలో సామరస్య వాతావరణం గురించి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ఉండాలని సూచించారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్లు ఫోన్లు చేసి మేము బ్యాంకు అధికారులము రుణమాఫీ అయిందని కేవైసీ అప్డేట్ చేయాలన్న కారణాలతో వివరాలు అడిగినప్పుడు చెప్పకూడదని అన్నారు. రైతుల రుణమాఫీ విషయంలో ఏదైనా సమస్య ఉంటే నేరుగా బ్యాంకుకు వెళ్లి బ్యాంకు అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 సైబర్ సెల్ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. గ్రామంలో ఎవరు కూడా బెల్ట్ షాప్ నడపవద్దని, ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గాని లేదా ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు. ప్రజల సమస్యలు తీర్చడానికి పోలీస్ అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవల అందిస్తారని తెలిపారు. ప్రజల ధన మాన ప్రాణ రక్షణకు పోలీస్ శాఖ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

## ఫ్లెక్సీ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే



**అడ్డగూడూరు, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** అడ్డగూడూరు మండల కేంద్రంలో శాలిగౌరారం మండలం భైరవుని బండ గ్రామానికి చెందిన బీసం మహేష్ & శివ సోదరులు నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ మల్లికార్జున ఫ్లెక్సీ సెంటర్ ను తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలం మరింత అభివృద్ధి పథంలోకి రావాలని,ప్రజలకు అవసరాలు ఇక్కడే తీర్చే విధంగా ప్రతి షాపు వారు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సేవ చేసేందుకు పదవుల అవసరం లేదు

### ప్రజా ప్రతినిధులకు ఘన సన్మానం



**ఇల్లందు, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** ఇల్లందు మండల ఎంపీపీ జడ్పిటిసి. వైస్ ఎంపీపీ. ఎంపీటీసీల పదవీకాలం ముగిసిన సందర్భంగా బోజ్జాయిగూడెంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల ప్రజాపరిషత్ పాలకవర్గం చేసిన సేవలు విశిష్ట సేవలని కొనియాడారు.ప్రజా సేవ చేయాలనుకుంటే పదవి ఉండాల్సిన అవసరం లేదు. పదవిలో ఉన్న లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేయాలని సూచించారు.తదుపరి ఎంపీపీ చీమల నాగ రత్తమ్మ, జడ్పిటిసి వాంకుడోత్ ఉమాదేవి వైస్ ఎంపీపీ మండల రాము ఎంపీటీసీలను శాలవాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ధన్ సింగ్ మున్సిపల్ చైర్మన్ దమలపాటి వెంకటేశ్వర్లు పిఎసిఎస్ చైర్మన్ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు మండల అధికారులు ప్రజాప్రతినిధులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆర్కిటెక్చర్ కార్యాలయం ప్రారంభించిన స్పీకర్



**పటాన్ చెరు, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బుధవారం పటాన్ చెరువు మండలం ముత్తంగిలో ఆర్కిటెక్చర్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ముత్తంగి చౌరస్తాలో వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన సురేష్ నాయక్ ఆర్ అండ్ ఆర్ డిజైనర్స్ ఆర్కిటెక్స్ కార్యాలయం ఏర్పాటు చేశారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై కార్యాలయాన్ని ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నీలం మధురాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అమ్మితే పిడి యాక్ట్

### పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మధు



**మధిర, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** మధిర పోలీస్ సర్కిల్ పరిధిలోని ఎర్రుపాలెం మండలం రేమిడిచర్ల వద్ద ఎర్రుపాలెం ఎస్ఐ వెంకటేష్ వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా ఒక ద్విచక్ర వాహనంపై వస్తున్న ముగ్గురు వ్యక్తులను తనిఖీ చేయగా వారి వద్ద 780 గ్రాముల గంజాయి దొరికినట్లు సీఐ మధు విలేకరులకు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సీలేరులో మధు అనే వ్యక్తి వద్ద నుండి గంజాయి కొని ఖమ్మం జిల్లా మధిరలో అమ్మేందుకు తమ్మిశెట్టి ఏసోబు,రామిశెట్టి యుగంధర్,భూక్య అనూష్ నాయక్ అనే వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి ఒక మోటార్ సైకిల్ రెండు సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.మధిర సర్కిల్ పరిధిలో గంజాయి అమ్మితే పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. యువత ఎక్కువ గంజాయి వైపు మొగ్గు చూపుతున్న తరుణంలో వారిపై తల్లిదండ్రులు నిఘా ఉంచాలన్నారు.గన్ సాయి టెస్టింగ్ మిషన్లు కూడా వచ్చాయని త్వరలో వీటిని ప్రారంభించడం జరుగుతుందన్నారు.గంజాయిని పట్టుకోవడంలో కీలకపాత్ర పోషించిన ఎర్రుపాలెం ఎస్ఐ వెంకటేష్ కు రివార్డు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు.

## తల్లిపాలతోనే... శిశువు ఆరోగ్యం పదిలం

### ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామచంద్రయ్య




**వికారాబాద్, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** తల్లిపాలలో శిశువుకు సంపూర్ణ పోషకాహారం లభిస్తుందని, తద్వారా శిశువు ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రొఫెసర్ రామచంద్రయ్య, జిల్లా మాత శిశు సంరక్షణ అధికారిణి డాక్టర్ వై. పవిత్ర, శిశు వైద్య నిపుణులు డా.శిరీష స్పష్టం చేశారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జనరల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ రామచంద్రయ్య ఆధ్వర్యంలో జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారిణి డాక్టర్ వై.పవిత్ర తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శిశు వైద్య నిపుణులు డా.శిరీష మాట్లాడుతూ ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ప్రతి ఏటా ఆగస్టు మొదటి వారంలో జరుపుతారని తెలిపారు. పాలిచ్చే తల్లి ఆరోగ్యం, ఆహారం మొదలుకొని, తల్లి శిశువుకు పాలిచ్చే పద్ధతులను తర్ఫీదు ఇచ్చారు. ముర్రు పాల ప్రాముఖ్యతను వివరించారు. తల్లి బిడ్డకు ఇవ్వగల మొదటి కానుక తల్లిపాలే అని పేర్కొన్నారు. తల్లి పాలకు ప్రత్యామ్నాయం మరే డబ్బా పాలు సరి కావని సూచించారు. తల్లిపాలతో శిశువు ఆరోగ్యం పదిలంగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఓ డాక్టర్ వెంకటరమణ, డిప్యూటీ ఆర్. ఎం ఓ.డాక్టర్ చందర్, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ 1 శాంతబాయి, ఆరోగ్య సిబ్బంది, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.

# గర్భిణీలకు సామూహిక సీమంతం





### హాజరైన పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

**శ్రీకాకుళం, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** మారుతున్న సమాజంలో పాశ్చాత్య సంస్కృతికి అలవాటు పడిపోతున్నామని, కానీ తల్లి పాలు బిడ్డకు అమృతం కంటే ఎక్కువని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. శ్రీకాకుళం జిల్లా పలాస ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో ఎమ్మెల్యే శిరీష ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుతున్న పరిస్థితుల రీత్యా భార్యా భర్త లిరువు రూ ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ఉంటూ కుటుంబాలను నెట్టుకొస్తున్న పరిస్థితులున్నాయన్నారు.ఓ ముప్పై ఏళ్ల కిందటే డబ్బా పాలు ప్రాముఖ్యత పొంది, తల్లి తన బిడ్డకు పాలనందించే సంప్రదాయాన్ని చెరిపేశాయని నిట్టూర్చారు. అయితే బిడ్డకు తల్లి పాలే శ్రేష్ఠమని, రోగనిరోధక శక్తిని పెంచుతాయన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వాలు తల్లిపాల విశిష్ఠతపై రానున్న తరం ఆరోగ్యంగా ఉండాలని మళ్లీ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మహిళ గర్భం దాల్చినప్పట్నుంచి ఇంట్లోని వృద్ధులు తగు సలహాలు సూచనలిచ్చేవారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నమవ్వడంతో ఆ బాధ్యతను ఐసీడీఎస్ తీసుకుని, చాలా చక్కగా విధులు నిర్వహిస్తోందని కితాబునిచ్చారు. పూర్వ పరిచయం లేకపోయినా, తాము ఉద్యోగం చేస్తున్నామని కాకుండా తమ కుటుంబ సభ్యులకే సేవ చేస్తున్నామనేలా అంగన్వాడీ కార్యకర్తలు తమ విధులు నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. వారి సేవలు విలువకట్ట లేనివన్నారు. అంతకుముందు పలువురు గర్భిణులకు సామూహిక సీమంతాన్ని వేడుకగా చేపట్టారు. చిన్నారులకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించారు. ఆమెతో పాటు సి.డి.పి.ఓ. లావణ్య, పి.డి. శాంతిశ్రీ, డి.సి.పి.ఓ.రమణ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, విఠల్ రావు, బడ్డ నాగరాజు, లోడగల కామేశ్వరరావు, కుత్తుం లక్ష్మణ, అంగన్వాడీ కార్యకర్తలు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇన్వెస్ట్ మెంట్, ట్రేడింగ్ పేర్లతో సైబర్ మోసాలు



### జిల్లా సైబర్ క్రైమ్ డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి

**పటాన్ చెరు, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** శ్రీ: సమాజంలో జరుగుతున్న సైబర్ మోసాలతో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని జిల్లా సైబర్ క్రైమ్ డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధవారం పటేల్ గూడాలోని ఐఐటి రామయ్య ఇష్టా విద్యాలయంలో సైబర్ క్రైమ్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ దేశాలు సైబర్ క్రైమ్ మోసాలకు గురవుతుందని, దేశంలో రోజుకు 40 కోట్ల మేర సైబర్ మోసాలు జరుగుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రోజుకు మూడు, నాలుగు చోట్ల సైబర్ క్రైమ్ మోసాలు జరుగుతున్నాయన్నారు. లింక్స్, ఓటిపి, ట్రేడింగ్, ఇన్వెస్ట్ మెంట్ వంటి పలు సైబర్ మోసాలకు గురవుతున్నట్లు చెప్పారు. వచ్చిన లింక్స్ గాని ఓటిపి లకు గాని స్పందించ వద్దని చెప్పారు.దఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ సీఐ రవి, కళాశాల చైర్మన్ కార్తీక్ కోట, ప్రిన్సిపాల్ వి.ప్రేమ్ కుమార్, కళాశాల అడ్మిన్ దేవదానం క్యాంపస్ ఇంచార్జ్ వినోద్, కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలల హక్కులపై అవగాహన.. డిసిపియు ఐ.నిర్మల





**ధర్మపురి, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** బాలల హక్కులను పరిరక్షించాల్సిన భాద్యత ప్రతీ ఒక్కరిపై ఉందని పెద్దపల్లి జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ మెంబర్ ఐ.నిర్మల అన్నారు.బుధవారం ధర్మారం మండలంలోని పత్తిపాక, నర్సింగాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన బాలల హక్కుల అవగాహన సదస్సులో నిర్మల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలకార్మికులను ఎవరుకూడా ప్రోత్సాహించకూడదని నేటి పిల్లలే రేపటి పౌరులు కాబట్టి బడి వయసు ఉన్న ప్రతి ఒక్కరిని విధిగా మనమందరం పాఠశాలల్లో చేర్పించి దేశ భవిష్యత్తుకై పాటు పడాలని కోరారు.ఈ సందర్భంగా బాలల హక్కుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు ప్రోత్సాహించవద్దని, పిల్లల హక్కుల పరిరక్షణ కోసం ఎలాంటి సమస్యలు ఎదురైనా 1098 నంబర్ కు ఫోన్ చేయలని సూచించారు. ఫోక్సో చట్టం గురించి ఈ సందర్భంగా తెలియజేసారు. తల్లిదండ్రులు లేని పిల్లలు ఎవరైనా ఉంటే తమకు సమాచారం అందిస్తే వారికి రెసిడెన్షియల్ విద్యను అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లయ్య, ఉపాధ్యాయులు శ్రీలత శారద సునిల్,శ్రీదేవి విద్యార్థులు పాల్గొన్నారు.

# వర్గీకరణను నిరసిస్తూ బాసరలో నిరసనలు





### స్థానిక ఎస్సై తాసిల్దార్ కు మెమొరండం అందజేత

**బాసర, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** ఎస్సీ వర్గీకరణ బిల్లును వ్యతిరేకిస్తూ బుధవారం బాసర మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా భీమ్ టైగర్ అధ్యక్షులు కామ్లే విఠల్ మాట్లాడుతూ ఏడుగురు సభ్యులతో కూడిన న్యాయస్థానంలో భాగంగా 341 ఆర్టికల్ ప్రకారం ఒకరు వీటిలో నిరాకరించడంతో ఎస్సీ వర్గీకరణ ఎలా జరుగుతుందని వర్గీకరణకు భారత దేశంలో 2/3 పార్లమెంటు రాజ్యసభలో 431 ఆర్టికల్, సవరణ చేసి ముందుగా జాతీయ ఎస్సీ ఎస్టీ కులగనన చేపట్టి అప్పుడు ఎస్సీ వర్గీకరణ చేయాలని ఇది ఏడుగురు సభ్యులతో కూడిన న్యాయస్థానం ధర్మసనం వాటిలో ఒకరు నిరాకరించడంతో బిజెపి ప్రభుత్వం మాలలకు అన్యాయం చేసే ఎస్సీ వర్గీకరణకు పూనుకుందని ఇప్పటికే దేశంలో 35 కులాలు ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నిరసిస్తున్నారని వాటిని పరిగణంలోకి తీసుకొని బిజెపి ప్రభుత్వం ఇప్పటికైనా వర్గీకరణ పై స్పష్టత ఇవ్వాలని మాలల ఐక్యత సంఘాలు నిరసన తెలుపడం జరిగిందని వారన్నారు. అంతకుముందు బాసర మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నేరుగా బస్టాండ్ వద్ద రైల్వే స్టేషన్ చత్రపతి శివాజీ విగ్రహం వద్ద నిరసనలు తెలిపి అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ బాసర ఎస్సై గణేష్ తాసిల్దార్ కార్యాలయంలో ప్రత్యేక వినతి పత్రాన్ని సమర్పించి తమ నిరసనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాసర మండల కేంద్రంతో వివిధ గ్రామాలకు చెందిన అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు అధ్యక్షులు కొటారి భూమన్న అమూల్ నాగేష్ అబ్బువార్ రాజు దేవరావు సంజీవ్ నారాయణ గంగన్న పద్మాకర్ తో పాటు దాదాపు 100 మందికి పైగా అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


# మార్కెట్ యార్డు అభివృద్ధికి కృషి మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి

**తాండూరు, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి సహకారంతో తాండూరు మార్కెట్ యార్డు ను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి వెల్లడించారు. తాండూరు పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి అధ్యక్షతన మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి ఎం. శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాలక మండలితో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి మాట్లాడుతూ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన మొదటిసారి జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగిందని వెల్లడించారు. మార్కెట్ కు వచ్చే రైతులకు సమస్యలు రాకుండా కృషి చేద్దామని తెలిపారు. మార్కెట్ యార్డు ను వ్యాపార పరంగా అభివృద్ధి చేసే అంశాలను చర్చించుకున్నారు.



ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, పాలక మండలి సభ్యులు, మార్కెట్ కమిటీ సూపర్వైజర్ హబీబ్ అల్వి, మార్కెట్ కమిటీ కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

## ఢిల్లీ పర్యటనలో ఎమ్మెల్యే బొజ్జల



**శ్రీకాళహస్తి, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి ఎమ్మెల్యే వజ్జల వెంకట సుధీర్ రెడ్డి కేంద్ర మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడుని కలిసి తిరుపతి విమానాశ్రయన్ని మరింత అభివృద్ధి చేయాలనీ కోరారు. తిరుపతి విమానాశ్రయాన్ని రాబోయే రోజులలో మరింత అభివృద్ధి చేసి విదేశీ విమాన సర్వీస్ లను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర గృహ నిర్మాణం అర్బన్ డెవలప్మెంట్ మనోహర్లాల్ కట్టర్ ని కలిసిన బొజ్జల శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను మంజూరు చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## ఎంపీ భరత్ కు సత్కారం



**విశాఖపట్నం, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** తెలుగు రాష్ట్రాల ఎంపీలను దేశ రాజధాని న్యూఢిల్లీలో ఆంధ్ర అసోసియేషన్ బుధవారం ఘనంగా సన్మానించింది. ప్రఖ్యాత స్వాతంత్ర సమరయోధులు ఎన్జీరంగా, కాశీనాధుని నాగేశ్వరరావు వి.వి గిరి వంటి తెలుగు ప్రముఖులు స్థాపించిన ఆంధ్ర అసోసియేషన్ తదనంతర కాలంలో ఎర్రం నాయుడు డాక్టర్ ఎం వి వి ఎస్ మూర్తి వంటి వారు ప్రోత్సహించారని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా విశాఖ ఎంపీ భరత్ ను ఘనంగా సత్కరించారు.



సాధన మానసిక వికలాంగుల కేంద్రం టేకుల సోమవారం లో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుమార్తె కుంభం కీర్తి రెడ్డి జన్మదిన వేడుకలను మానసిక వికలాంగుల కేంద్రంలో నిర్వహించి కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బత్తిని నగేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పుసుకూరి లింగస్వామి, ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షుడు శ్యామల సాయికుమార్, చిన్నపాక నరేందర్, బుగ్గ ఉదయ్, ఓర్సు మనోజ్ కుమార్, బత్తిని అరుణ్, గంగాపురం రాజు, తదితరులు పాల్గొన్నారు.

*-వలిగొండ, ఆగస్టు 7 (నిఘా న్యూస్):*

## విధులు బహిష్కరించిన నందిమేడారం న్యాయవాదులు



**ధర్మపురి, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** తెలంగాణ అడ్వకేట్ జేఏసీ పిలుపుమేరకు బుధవారం రోజున మెజారిటీ ఈసీ సభ్యుల నిర్ణయం మేరకు నందిమేడారం అసోసియేషన్ న్యాయవాదులు కోర్టు విధులు బహిష్కరించారు. జనగామ బార్ అసోసియేషన్ సభ్యులు గద్దల అమృతరావ్ అతని సతీమణి గద్దల కవిత ఒక కేసు విషయంలో జనగామ పోలీస్ స్టేషన్ కి వెళ్తే పోలీసుల వారిని తిట్టి వారిపై దాడి చేసినందుకుగాను అలాగే సిరిసిల్ల పోలీస్ వాళ్ళు కోర్టు ఆర్డర్లను అమలు చేయడంలో ప్రదర్శించిన అలసత్వానికి మరియు నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా సిరిసిల్ల బార్ అసోసియేషన్ చేస్తున్న ఉద్యమానికి మద్దతుగా కోర్టు విధులు బహిష్కరించినట్టు నంది మేడారం న్యాయవాదులు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ బోట్ల లక్ష్మి నర్సయ్య,ప్రధాన కార్యదర్శి ఆకారి రాజేశం, సీనియర్ ఈసి.మెంబెర్ గడ్డం లింగ రెడ్డి,స్పోర్ట్స్ అండ్ కల్చరర్ సెక్రటరీ భీమారాపు సంపత్ కుమార్ బల్ల సరిత, రావుల రజిత పాల్గొన్నారు.

## నగరి ప్రీతంను కలిసిన సిద్దిపేట నేతలు



**సిద్దిపేట, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర షెడ్యూల్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం అధ్యక్షుడుగా నియమితులైన నగరి ప్రీతంను, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షుడు కొమ్ము విజయ్ కుమార్ కొత్తూరు నరహరి చింత కింది శెంకర్ పుట్ల యేసులు బుధవారం హైదరాబాద్ లోని రాష్ట్ర షెడ్యూల్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం కార్యాలయంలోకలసి పుష్పగుచ్ఛన్నందించి శల్వాతో సన్మానించారు. ఇలాగే మీరందరూ పార్టీకోసం పనిచేస్తే ఇంకా మరెన్నో అవకాశాలుఅందిపుచ్చుకునే స్థాయిలోకి చేరుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ పొన్నాల రాజేష్, కాంగ్రెస్ పార్టీ ఐ ఎన్ టి యూ సి జిల్లా అధ్యక్షులు వడ్ల కొండ రవీందర్ గౌడ్ సిద్దిపేట అర్బన్ మండల్ చైర్మన్ బందెల కనకయ్యలు పాల్గొన్నారు.

## గుంటూరు పల్లిలో తల్లిపాల వారోత్సవం



**కరీంనగర్ రూరల్, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** కరీంనగర్ రూరల్ మండలం గుంటూరు పల్లి గ్రామంలో ముగింపు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మల హాజరై మాట్లాడుతూ తల్లి పాలు పట్టే విధానం గురించి, తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. మొదటి గంటలోపు వచ్చే ముర్రుపాలు బిడ్డకు ఎంతో శ్రేష్ఠమైనవని అన్నారు. తొలి టీకా వ్యాధులకు రక్షణ కల్పిస్తుందని తల్లులకు అవగాహన కల్పించారు. ఏడవ నెల నుండి 24 నెలల వరకు అనుబంధ పోషకాహారంతో పాటు తల్లిపాలు ఇవ్వాలని తెలిపారు.ఈ సందర్భంగా అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ రజియా బేగం,ఎస్ హెచ్ జి సభ్యులు, వివో సభ్యులు సిఏ,తల్లులు గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

# న్యాయవాదులపై పోలీసులు దాడులు

- సివిల్ తగాదాల్లో తలదూరుస్తున్న పోలీసులు
- జనగామ, సిరిసిల్ల న్యాయవాదులపై పోలీసుల వైఖరికి నిరసన
- విధులు బహిష్కరించిన కరీంనగర్ జిల్లా న్యాయవాదులు




**కరీంనగర్, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** జనగామ, సిరిసిల్ల కోర్టులలో ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాదులపై అక్కడి స్థానిక పోలీసులు చేసిన దౌర్జన్యానికి, దాడికి నిరసనగా బుధవారం కరీంనగర్ జిల్లా కోర్టు న్యాయ వాదులు విధులు బహిష్కరించి జిల్లా కోర్టు ఎదురుగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఒక సివిల్ కేసు విషయంలో జనగామ కోర్టులో న్యాయవాదులుగా ప్రాక్టీస్ చేస్తున్న దంపతులు అమృత రావు, కవిత లు జనగామ పోలీస్ స్టేషన్ కు వెళ్లగా అక్కడి ఇన్స్పెక్టర్ దురుసుగా ప్రవర్తించడమే కాకుండా తిరిగి వెళ్లిపోతున్న న్యాయ వాద దంపతులను బలవంతంగా పోలీస్ స్టేషన్ కు తరలించి అమృత రావు అనే న్యాయవాదిపై దాడి చేయడమే కాకుండా అతని భార్యయైన కవిత అనే మహిళ న్యాయవాదిపై, మగ పోలీసులు చేయి వేయడాన్ని తీవ్రంగా పరిగణించి రాష్ట్ర డిజిపి తక్షణమే స్పందించి దౌర్జన్యానికి పాల్పడ్డ సంబంధిత పోలీసులను సస్పెండ్ చేసి వారిపై కేసు పెట్టి చర్యలు తీసుకోవాలని కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. అలాగే సిరిసిల్ల కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న సురభి సత్యనారాయణ రావు కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయాలని సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్‌కు వివరిస్తే అక్కడి ఇన్స్పెక్టర్ ఇలాంటి కోర్టు ఉత్తర్వులు ఎన్నో వస్తుంటాయి, వాటిని మేము పట్టించుకోమని ఉత్తర్వును చింపి వేసి ఆ సీనియర్ న్యాయవాదనే చూడకుండా పరుష పదజాలంతో దూషించిన తంగళ్లపల్లి ఇన్స్పెక్టర్‌పై నేటికి చర్యలు తీసుకోక పోవడంతో ఆంతర్యం ఏమిటో రాష్ట్ర డి.జి.పి సమాధానం చెప్పాలని బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. కొద్ది రోజుల క్రితం సిద్దిపేట జిల్లా కోర్టుకు చెందిన రవి కుమార్ అనే న్యాయవాదిపై కూడా ఇలాగే పోలీసులు దాడి చేసిన సంఘటన మరువక ముందే మళ్లీ ఈ రెండు సంఘటనలు జరగటం పోలీసులు అత్యుత్సాహానికి నిదర్శనమని బేతి మహేందర్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. ఈ వరుస సంఘటనల పట్ల రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు వెంటనే స్పందించాలని, దాడులకు పాల్పడ్డ సంబంధిత పోలీసులను విధుల నుండి తొలగించి వారి పై కేసులు నమోదు చేయాలని, భవిష్యత్ లో ఇలాంటి సంఘటనలు జరుగకుండా చూసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వమే తీసుకోవాలని కోరారు. తీసుకొని పక్షంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని కోర్టులను స్థంబింప చేసి విధులు బహిష్కరించి అన్ని కోర్టుల ముందు టెంట్ లు వేసి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా, పోలీసుల ఆగడాలకు వ్యతిరేకంగా దీక్షలు, ధర్నాలు చేస్తామని కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో ఉపాధ్యక్షులు టి.రఘువీర్, జాయింట్ సెక్రటరీ భీమ సాహెబ్, కోశాధికారి రామగిరి శ్రీనివాస్, స్పోర్ట్స్ సెక్రటరీ మడిపెల్లి రవి, మహిళ ప్రతినిధి రేణుక, కార్యవర్గ సభ్యులు సుంకే దేవకిషన్, బెజ్జంకి శ్రీకాంత్, పస్తం ఆంజనేయులు, సీనియర్ న్యాయ వాదులు కుసుంభ కృష్ణ రావు, పెంచాల ప్రభాకర్ రావు, పురెళ్ల రాములు, లింగంపల్లి నాగరాజు, నర్సింగ్, స్వామి, తేజ్ దీప్ రెడ్డి, మోబిన్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆర్టీసీ బస్సు నడిపిన ఎమ్మెల్యే

**పెబ్బేరు, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆర్టీసీ డ్రైవర్ అవతారం ఎత్తాడు. విద్యార్థులు ఉద్యోగులు ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని బుదవారం వనపర్తి పట్టణంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి లోకల్ సర్వీస్ బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కొత్త బస్సుకు పూజలు చేసి, జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం 10 కిలోమీటర్ల పాటు ఎమ్మెల్యే మేఘారెడ్డి బస్సును నడిపారు. డ్రైవింగ్ పట్ల పూర్తి అవగాహన ఉండడంతో ఆర్టీసీ డ్రైవర్ సలహాలు తీసుకొని ఉత్సాహంగా బస్సు నడిపాడు. ఎమ్మెల్యేతో పాటు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు టిక్కెట్టు తీసుకొని బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు ప్రవేశపెట్టిన ఈ బస్సుల వల్ల మరింత మేలు జరుగుతుందని, వనపర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడమే తన లక్ష్యమని మొదటగా వనపర్తి పట్టణ విద్యార్థుల సామాన్య ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు ఈ బస్సును ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు.

## పైరవీలు చేసే వారిని దూరం పెట్టండి

### వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి



**పెబ్బేరు, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** అధికారులు అవినీతి రహితంగా పనిచేయాలని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి సూచించారు. తన పేరు చెప్పుకొని పైరవీలు చేసే వారిని దూరంగా పెట్టాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి ఒక ప్రకటనలో సూచించారు. వనపర్తి నియోజకవర్గంలో బెదిరింపులకు పాల్పడితే ఫిర్యాదు చేయండి నేరుగా తనకు ఫిర్యాదు చేయాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి సూచించారు. రైస్ మిల్లర్స్, రియల్ ఎస్టేట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగ కల్పనలో, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ ప్రభుత్వ పథకాల్లో ఎమ్మెల్యే మనుషులమని లేదా వ్యక్తిగతంగా ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే తన నంబర్ 9494216666కు ఫోన్ చేయాలని లేదా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని చెప్పారు.

## స్వచ్ఛదనం- పచ్చదనం నిరంతర ప్రక్రియ

### అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



**పెబ్బేరు, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** పచ్చదనం పెంచే ఉద్దేశంతో ప్రభుత్వం తీసుకువచ్చిన స్వచ్ఛ దనం- పచ్చదనం అనేది నిరంతర ప్రక్రియ అని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు.స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్ పెబ్బేరు మున్సిపాలిటీలో పర్యటించి కార్యక్రమాలను పర్యవేక్షించారు.ముందుగా అయ్యవారిపల్లిలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాలను పర్యవేక్షించారు మొక్కలు బాగా నాటాలని సూచించారు. అంగన్ వాడి కేంద్రంలో విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం పెబ్బేరు మున్సిపాలిటీలో అంబేద్కర్ పార్క్ వద్ద చెత్త తొలగింపు పనులను పర్యవేక్షించారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను సూచించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వాల్ పెయింటింగ్ పరిశీలించారు.కార్యక్రమంలో పెబ్బేరు ఎంపీడీవో, ఎంపీఓ, మున్సిపల్ కమిషనర్, అధికారులు తదితరులు అదనపు కలెక్టర్ వెంట

## పోలీసులను అభినందించిన కమిషనర్

### లిఫ్టులో ఇరుక్కున్న విద్యార్థులను బయటకు తీసుకొచ్చిన పోలీసులకు ప్రశంసా పత్రం



**ఉప్పల్, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** లిఫ్టులో ఇరుక్కున్న విద్యార్థులను పోలీసులు బయటకు తీసుకొచ్చిన ఘటన ఉప్పల్ స్కైవాక్ వద్ద మంగళవారం జరిగింది. ఉప్పల్ రింగ్ రోడ్డు చౌరస్తాలోని స్కైవాక్ లిఫ్టులో విద్యార్థులు ఇరుక్కుపోయి దాదాపు నలభై నిమిషాల పాటు డోర్లు ఓపెన్ కాక లోపలే ఇబ్బంది పడిన ఈ ఘటనలో జ్యోతి, వాసవి, జాన్సన్ అనే ముగ్గురు విద్యార్థులు మెట్రోస్టేషన్ వైపు వెళ్లేందుకు ఉప్పల్ రింగ్ రోడ్డులోని స్కైవాక్ లిఫ్ట్ ఎక్కారు. బయటకు వెళ్లేందుకు ఎంతసేపటికీ డోర్లు ఓపెన్ కాక పోవడంతో ఆందోళన చెంది 100కు కాల్ చేశారు. సమాచారం అందిన తక్షణమే స్పందించిన ఉప్పల్ ట్రాఫిక్ పోలీసులు వెళ్లి లిఫ్ట్ డోర్ పగలగొట్టి విద్యార్థులను బయటకు తీసుకొచ్చారు. కమిషనర్ సుధీర్ బాబు పెట్రో కార్, బ్లూ కోల్ట్స్ వంటి క్షేత్రస్థాయి విధి నిర్వహణలో మహిళా సిబ్బందికి మరింత ప్రాధాన్యత ఇస్తూ వారి శక్తియుక్తులను మరియు ప్రతిభను ప్రదర్శించే అవకాశం కల్పిస్తున్నారు. తద్వారా సామాన్య ప్రజలు, మహిళలు మరింత ధైర్యంగా తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకువస్తున్నారు. ఉప్పల్ స్కైవాక్ వద్ద ఘటనలో మహిళా కానిస్టేబుళ్లు లిఫ్టులో ఇరుక్కున్న విద్యార్థులను బయటకు తీసుకురావడం జరిగింది. ఈ ఘటనలో సమన్వయంతో వ్యవహరించి, ఎంతో శ్రమించి విద్యార్థులను రక్షించిన కానిస్టేబుల్ ఝాన్సీ, ఇతర కానిస్టేబుళ్లను కమిషనర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి ఐటి సెల్ నరేందర్ గౌడ్, ఉప్పల్ స్టేషన్ హౌజ్ అధికారి ఎన్.ఎలక్షన్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ ట్రాఫిక్-1 లక్ష్మీమాధవి ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా సిఆర్పిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

**విశాఖపట్నం, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** విశాఖలో 198 సిఆర్పీ సిఎఫ్ 17వ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. విశాఖ సీ షోర్ ఎన్ఎంసి అధికారుల సహకారంతో స్వచ్ఛ భారత్ అభియాన్ నిర్వహించారు. ఏ ఎన్ హెచ్ఓ,సి బి ఓ హిమ శైలజ వార్డ్ శానిటేషన్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీ రాజేష్ పాండే, కమాండెంట్ ఆదేశాల మేరకు స్వచ్ఛభారత్ ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణపై బి వి కే హై స్కూల్ లోని విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడిని ఖండించండి

### పాలస్తీనా సంఘీభావ సదస్సును జయప్రదం చేయండి

### ఆవాజ్ జిల్లా అధ్యక్షుడు పి. చాంద్ భాషా పిలుపు



**కడప, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** కడప నగరంలోని ఆవాజ్ కార్యాలయం నందు పాలస్తీనా సంఘీభావ సదస్సుకు సంబంధించిన కరపత్రం విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆవాజ్ జిల్లా అధ్యక్షులు పి,చాంద్ భాషా మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా, ఇజ్రాయిల్ పాలస్తీనా ప్రజలపై ఏకపక్షంగా చిన్నారులు, మహిళలు, వృద్ధులు, మరియు పాఠశాలలు, వైద్యశాల లు,ప్రార్థన స్థలాల పైన అని తేడా లేకుండా ఇజ్రాయిల్ సైన్యం బాంబుల వర్షం కురిపిస్తూ, అక్కడి ప్రజల ప్రాణాలను, హరిస్తున్నారు. అంతర్జాతీయ యుద్ధ న్యాయ సూత్రాలను ఆ దేశ అధ్యక్షుడు నేతన్యహ చట్టాలను ఉల్లంఘించి, అక్కడి ప్రజలపై తీవ్రంగా దాడి చేస్తున్నప్పటికీ, ఖండించడానికి, ఆదుకోవడానికి ఎవరికి చేతకావడం లేదని, ప్రపంచ దేశాలు అన్ని కూడా ప్రేక్షక పాత్ర వహించి చూస్తూ ఉన్నాయని, అంతర్జాతీయంగా ఐక్యరాజ్యసమితి అనేకసార్లు, ఇజ్రాయిల్ ఉన్మాదాన్ని కట్టడి చేయాలని ప్రయత్నం చేసిన ఫలితం లేకుండా పోతుందని, ఇజ్రాయిల్ యుద్ధఉన్మాదంను అమెరికా బలపరుస్తూ, సామ్రాజ్య వాద దేశంను భయపడి, ఇతర దేశస్థులు ఎవరు కూడా వారికి వ్యతిరేకంగా పాలస్తీనా ప్రజలకు మద్దతుగా రావడానికి సాహసించడం లేదని, గతంలో భారతదేశం, పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా ఉండేదని, ఇది ఇజ్రాయిల్ యుద్ధ ఉన్మాదం,సామూహిక దాడికి మద్దతు ఇవ్వడం చాలా బాధాకరం అన్నారు.

ప్రపంచంలో ఉండే మానవతావాదులు ప్రజాతంత్ర వాదులు వామపక్షాలు, ముక్త కంఠంతో బయటికి వచ్చి, పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా, మద్దతుగా నిలవాలని, వారు కోరారు. ఇజ్రాయిల్ దేశానికి అమెరికా దేశం అధునాతనమైన, అత్యాధునిక ఆయుధాలను, ఇజ్రాయిల్‌కి సరఫరా చేస్తుందని వారి వ్యాపారాన్ని లబ్ధి చేకూర్చే విధంగా యుద్ధాన్ని వాడుకుంటుందని వారు అన్నారు.

ఆవాజ్ రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా, అన్ని జిల్లాలలో పాలస్తీనాకు మద్దతుగా అన్ని జిల్లాల్లో సదస్సులు నిర్వహించాలని పిలుపు ఇవ్వడం జరిగింది. 11వ తేదీ ఆదివారం కడప నగరం బాలాజీ నగర్,వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ ప్రక్కన ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తారు. ఈ సదస్సుని అన్ని ప్రజా సంఘాల నాయకులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, లౌకికవాదులు, కళాకారులు, అభ్యుదయవాదులు, ప్రతి ఒక్కరూ పాల్గొని సదస్సుని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ అన్వర్ భాష, ఎస్ భాష పాల్గొన్నారు.

## నాసిరకంగా రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణం

### బ్రిడ్జి గోడల నుండి నీళ్లు ఉబికి వస్తున్న చిత్రం



**మధిర, ఆగస్టు 7(నిఘా న్యూస్):** మండల పరిధిలోని దెందుకూరు గ్రామం వద్ద ఇటీవల నిర్మాణం పూర్తి చేసుకున్న రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణ పనులు మరి నాసిరకంగా ఉన్నాయని స్థానిక ప్రజల వాపోతున్నారు. బుధవారం తెల్లవారు జామున కురిసిన వర్షానికి రైల్వే అండర్ బ్రిడ్జి సైడ్ వాల్ గోడల నుండి నీరు బ్రిడ్జి గ్రౌండ్ లోకి రావడంతో నీరు నిలవఉండి రాకపోకలకు ఇబ్బంది కరంగా మారింది.అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణం పనులు కాంట్రాక్టర్ నాసిరకంగా నిర్మించాడని, నిర్మాణం నాణ్యతతో లేదని దెందుకూరు గ్రామ ప్రజలు ఆరోపించారు. తక్షణమే రైల్వే ఉన్నతాధికారులు స్పందించాలని రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జిని నాసిరకంగా నిర్మించిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరారు.

## సబ్ రిజిస్ట్రార్ ను సన్మానించిన రియల్ వ్యాపారులు

**షాద్‌నగర్, ఆగస్టు 7(నిఘా న్యూస్):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం లోని ఫరూక్ నగర్ సబ్ రిజిస్ట్రార్ గా నియమితులైన డి.శ్రీనివాస్ కుమార్, షాద్ నగర్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ ఇంచార్జిగా వికాస్ రెడ్డి లను షాద్ నగర్ రియల్ ఎస్టేట్ యూనియన్ అధ్యక్షులు పీర్లగూడెం రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం సబ్ రిజిస్టర్ ఆఫీస్ కి స్వాగతం పలికి శాలువా పూలదండలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న వారిలో షాద్ నగర్ రియల్ ఎస్టేట్ యూనియన్ అధ్యక్షులు పీర్లగూడెం రవీందర్ గౌడ్ ఉపాధ్యక్షుడు కబీర్ ఆహ్మద్ జనరల్ సెక్రెటరీ హైదర్ గోరి అజ్మత్ శంకర్ నాయక్ అంజద్ గోరి వెంకటేష్ తహేర్ చాహుష్ జలల్ గోరి ఇబ్రహీం అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.



## గద్దర్ నటించిన చివరి చిత్రం...

# ఈనెల 30న ఉక్కు సత్యాగ్రహం రిలీజ్





**విశాఖపట్నం, ఆగస్టు 7 (నిఘా న్యూస్):** విశాఖ ఉక్కు తెలుగు వారి హక్కు నినాదం తో దర్శక, నిర్మాత హీరో జనం స్టార్ సత్యారెడ్డి నిర్మాణంలో ప్రజా యుద్ధనౌక, విప్లవ కవి గద్దర్ నటించిన ఆఖరి చిత్రం, ఉక్కు సత్యాగ్రహం ఈ చిత్రాన్ని ఈ నెల 30న విడుదల చేస్తున్నారు. జాతీయ ఉత్తమ ప్రముఖ దర్శకులు నిర్మాత బి.నర్సింగరావు. తెలంగాణా రాష్ట్ర గీతం రూపశిల్పి అందెశ్రీ, గద్దర్ తనయుడు సూర్యం, జానపద కవి గోరేటి వెంకన్న, ప్రొఫెసర్ కోదండరాం, నందిని సిద్ధారెడ్డి, అల్లం నారాయణ ప్రముఖులు సంయుక్తం గా పోస్టర్ విడుదల చేసి రిలీజ్ డేట్ నిర్ణయించి ప్రకటించారు.

గద్దరన్న మూడు పాటలు పాడి రెండు పాటల్లో మరియు కొన్ని సందేశాత్మక సీన్స్‌లో నటించారు. గోరేటి వెంకన్న, సుద్దాల అశోక్ తేజ అద్భుతమైన సాహిత్యం అందించారు. ఈ సందర్బంగా చిత్ర దర్శక, నిర్మాత, కథానాయకుడు సత్యారెడ్డి మాట్లాడుతూ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, భూనిర్వాశితులకి న్యాయం కోసం ఉక్కు సత్యాగ్రహం సినిమాని ఒక గ్రంథంలా, కళా ఖండంలా మూడు సంవత్సరాలు పాటు కష్టపడి నిర్మించామని నిజమైన స్టీల్ ప్లాంట్ యూనియన్ లీడర్స్, ఎంప్లాయిస్, భూ నిర్వాసితులు, ఎంతోమంది మేధావులు, కవులు కళాకారుల, రచయితలు కూడా ఈ చిత్రం లో నటించారని తెలిపారు. ఢిల్లీ ఇండియా గేట్, జంతర్ మంతర్, ఆంధ్రప్రదేశ్ భవన్, సింగరేణి కోల్ మైన్స్, విశాఖపట్నం ప్రాంతాల్లోని వివిధ లొకేషన్ లలో షూటింగ్ చేశామని చెప్పారు. ఈ ఆగస్టు నెల 30 వ తేదిన ప్రపంచం వ్యాప్తంగా రెండు వందల దియోటర్ల పైగా విడుదల చేస్తున్నట్లు సత్యారెడ్డి తెలిపారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com